VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

7-10-1964

సంపుటి 14 సంచిక 202] విజయవాడ • 7-10-1964 బుధవారం [6 పేజీలు 7 పై.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	పేజీలద్వారా	బోర్డుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

మీకిష్టమైన నూనెలోనూ నటెట్టుడు
కాష్మీర్-కుసుం
కేశములను పెంగించును అకాలనెరనుమాన్పును.
చరుమ ఉపద్రవములకు సౌంటలక్స్ చరుమ అపాయములకు
మూలము
"కొండ" కిష్టమైన ఓదువత్తులు ఓనువాసనలు ఓప్పపరీక్షలు పాటించి
నంజకగూడు పండ్ల పొడి & అపూర్వ ఔషధములు • •
నాలపజిలు యునైటెడ్ కార్పొరేషన్, మద్రాసు (సుందరాబాదు, హైదరాబాదు)
మీ కిష్టమైనా?

File Copy
Dept of Public Relations, Hyd. A. P.

ప్రపంచంలో ఘర్షణలను తగ్గించడమే అలీనరాజ్యాల లక్ష్యం

కైరో మహాసభను ప్రారంభిస్తూ ఐక్యఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ప్రసంగం

బెల్‌గ్రేడ్ మహాసభ కాలంకంటె ప్రపంచపరిస్థితి ఎంతో మెరుగైందని వివరణ

కైరో, అక్టోబరు 6

అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతను, సంఘర్షణను సాధ్యమైనంత మేరకు తగ్గించడమే అలీనరాజ్యాల లక్ష్యమని ఉభయ శిబిరాలతోనూ వైరహారాలు చేసి సౌకర్యాలు పొందటంకాదని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడిక్కడ అలీన రాజ్యాల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు. 1961 లో బెల్గ్రేడ్‌లో అలీన రాజ్యాల సభ జరిగినప్పుడు అంతర్జాతీయ ఉద్రిక్తత తారస్థాయిలో ఉన్నదని, గత నాలుగేండ్లలో ఉద్రిక్తత ఎంతో తగ్గిందని ఆయన అన్నారు. ఈ నాలుగేండ్లలో అనేక దేశాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందాయని నాజర్ తెలియజేశారు. బెల్గ్రేడ్ మహాసభలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషిని నాజర్ స్తుతించారు.

సమావేశం 75 నిముషాలపాటు జరిగింది. నాలుగు ఖండాలకు చెందినట్టి 46 దేశాల రాజ్యాధినేతలు ప్రతినిధులుగానూ మరో పదిదేశాలవారు వీక్షకులుగానూ యీ మహాసభలో పాల్గొంటున్నారు.

నాజర్ ప్రసంగం

న్యాయబద్ధమైన శాంతి సాధనకోసం కృషి చేసే రాజ్యాల సమ్మేళనమే యీ అలీన దేశాల శిఖరాగ్ర సభ. మనం అడుగుతున్న లక్ష్యం ఇంకా సాధింపని బడలేదు అయినా అలక్ష్యసాధన దిశగా కొంత పురోగమింపక గలిగాం. అని నాజర్ చెప్పారు.

అంతర్జాతీయ ప్రాముఖ్యతనంతరించుకున్న బాండుంగ్, అడ్డిస్ అబాబా, బెల్గ్రేడ్ సభల మార్గంలోనే ప్రస్తుత మహాసభకూడా జరుగుతూ వున్నదని ఆయన అన్నారు.

1961 లో బెల్గ్రేడ్‌లో తొలిసారిగా అలీన రాజ్యాల సభ జరిగింది. యుద్ధమూ, శాంతి అనేవి అనాడు మహాసభ ముందు కొచ్చిన ప్రధాన చర్చనీయాంశాలు. అనాడు అంతర్జాతీయ ఉద్రిక్తతతారస్థాయికిచేరి అణుయుద్ధం సంభవించే ప్రమాదం అనన్యమైన స్థితిలో బెల్గ్రేడ్ మహాసభ జరిగింది. సామ్రాజ్యవాదం ఆఫ్రికా ఖండంలో తన ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి పెనుగులాడుతూవుండినది. ఆ సభ ప్రారంభమైన రోజునే వాడు తమ అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించారని ఆయన ఆనాటి పరిస్థితిని గుర్తు తేశారు.

బెల్గ్రేడ్ సభలో క్రియాశీలురైన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించిన పాత్రను వ్రస్తావించి, నాజర్ ఆయన స్మృతికి శ్రద్ధాంజలి సమర్పించారు. అనాటి సభలో కొంతి స్వాతంత్ర్యాల కంఠారావం పూరించి మనలందర్నీ ఉత్తేజితుల్ని చేసిన ఆయన యీనాడు మన మధ్యలేకపోవడం చాలా సంతాపకరంగా వుంది. అని ఆయన అన్నారు.

ఈ దరిమిలా అంతర్జాతీయ పరిస్థితిలో విస్తారమైన మార్పులు జరిగాయి. చాలా జాతులు స్వతంత్రం పొందాయి. అంతర్జాతీయ ఉద్రిక్తత కూడా చాలా సభలకు తగ్గింది అని ఆయన వివరించారు.

అలీన నీతికి కాలదోషం పట్టిందా?

అంతర్జాతీయ రంగంలోని ప్రత్యర్థి శిబిరాల మధ్య ఉద్రిక్తత తగ్గిన దృష్ట్యా అలీన విధానం అవసరత తీరిపోయిందని కొందరు వాదిస్తున్నారు. ఆ విధంగా వాదించే వారికి యీ విధానం విశిష్టత చేమీ బోధపడలేదనుకోవలసివుంది.

ఉభయ శిబిరాలతోనూ వైరసారాలు చేసి ఉభయుల నుండి సౌకర్యాలు సంపాదించుకోవడమే మన అలీన విధానం ఉద్దేశం కాదు. అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతనూ, సంఘర్షణలను సాధ్యమైనంత మేరకు తగ్గించడానికే మనం కృషి చేస్తూ వున్నాం.

మరో విషయం. అలీన విధానం అంటే ప్రపంచ సమస్యలకు దూరంగా వుండటం కానే కాదు. ఆ సమస్యలను పరిష్కరించటంలో మనంశాయశక్తులా కృషిచేశాం. కొన్ని పరిష్కార మార్గాలను రూపొందించాం కూడా అని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితులు కొంత మారినా న్యాయ సమతమైన శాంతి అనే మన లక్ష్యం యింకా నెరవేరలేదు. అయితే బలవంతమైన కొంత కృషి జరిగిందనేది నిశ్చయం.

శాంతి యుతంగా సహజీవనం వినా మరో మార్గంలేదని యీనాడు అందరూ గుర్తిస్తున్నారు. శాంతియుత సహజీవనానికి ప్రత్యామ్నాయం, మానవజాతి ఆత్మహత్య ఒక్కటేనని అంతా అర్థం చేసుకుంటున్నారు. అని ఆయన వివరించారు.

సామ్రాజ్యవాదం

సామ్రాజ్యవాదం అది యేరూపంలో వున్నా ప్రమాదకరమైన ప్రేలుడు పదార్థంలాంటిది.

అభివృద్ధి చెందిన దేశాలకూ, బరుగు స్థితిలో వున్న దేశాలకూ మధ్య, ఆయా దేశాల ప్రజల జీవన ప్రమాణాల్లో విపరీతమైన అంతరం వుంది. కాబట్టి మన లను సామ్రాజ్యవాదం శోషించ జేసింది. దూరాలు సమసిపోయి యేక ప్రపంచం అవిర్భావం చెందుతున్న వర్తమాన స్థితిలో మనకు న్యాయం చేకూరలని కోరుతున్నాం.

బానిసత్వంనుంచి బైటపడేటందుకు, అభివృద్ధిచెందేటందుకు పోరాడుతున్న జాతులపై దమన కాండయికనే మాత్రం కొనసాగడానికి వీలులేదు.

స్థానిక యుద్ధాలు; కిరాయి మూకలు

దక్షిణఅమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాల లోని పాలా దేశాల్లో యింకా చిన్న చిన్న స్థానిక యుద్ధాలు జరుగుతూనే వున్నవి. నిగ్గూ ఎగ్గూ లేకుండా యీ యుద్ధాలలో కిరాయి మూకలను వినియోగించుతున్నారు. ఈ పరిస్థితి అంతంకావాలి.

వైనాకు బ. రా. వ లో అర్హమైన స్థానం లభించాలి.

పాలస్తీనా

పాలస్తీనా ఒక అంతర్జాతీయ సమస్య. అరబ్ జాతికి చెందిన ఒక భూభాగాన్ని సామ్రాజ్యవాదం హరించింది. ఇక్కడ తన స్థావర మేర్పాటు చేసుకున్నది.

నిరాయుధీకరణ

నిరాయుధీకరణ త్వరితగతిని అమలు జరగాలి. బాండుంగ్ మహాసభ సామ్రాజ్యవాదాన్ని అందించి అన్ని జాతుల ప్రజల మనోభీష్టాన్ని ప్రతిబింబించింది మన మహాసభ ప్రపంచశాంతి కోసం కృషి జరపాలి. అని నాజర్ ఉద్బోధించారు.

స్వతంత్రయోధుల సంస్మరణ

మహాసభ ప్రారంభంలో నాజర్ ప్రతిపాదనపై వివిధ దేశాల ప్రతినిధులు ఒక నిముషం పేపు మౌనంగానిల్చింది వివిధదేశాల స్వతంత్ర పోరాటాల్లో అసువులుబాసిన స్వాతంత్ర యోధులకు శ్రద్ధాంజలి ఘటించారు.

(మిగతా 6 వ పేజీలో)

వివిధ దేశాల అధిపతులతో శ్రీ శాస్త్రి సంభాషణలు

కైరో, అక్టోబర్ 6

ద్వితీయ అలీన రాజ్యాల శిఖరాగ్ర మహాసభలో పాల్గొనుటకు కైరో వచ్చిన, వివిధ దేశాధినేతలను భారతప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి కలుసుకొని వారి సలహాలను పొందుతున్నారు.

నేడుకూడ శ్రీ శాస్త్రి వివిధ దేశాల నాయకులను కలిసి, వారితో తన సంభాషణలను కొనసాగించారు.

లావోస్ తటస్థ పక్ష ప్రధాని సౌవన్న ఫౌమాను, అల్జీరియా ప్రధాని మహమ్మద్ యూసఫ్‌ను నేడు శ్రీ శాస్త్రి కలుసుకొని తన సంభాషణలను కొనసాగించారు.

భారతదేశాన్ని సందర్శించ వలసిందిగా వారిని శ్రీ స్వరణ్‌సింగ్ గతంలో మహమ్మద్ యూసఫ్‌ను ఆహ్వానించారు. దానికి ఆయన తన సమ్మతిని తెలిపారు.

శ్రీ శాస్త్రి తిరిగి ఇప్పుడు గత ఆహ్వానాన్ని వారికి గుర్తుచేసి, భారతదేశాన్ని సందర్శించ వలసిందిగా వారిని కోరారు.

లావోస్ ప్రధాని సౌవన్నఫౌమాను నేడు ప్రధాని శ్రీ శాస్త్రి కలుసుకొని లావోస్ పరిస్థితిని చర్చించారు.

నేటిరాత్రి ప్రారంభమయ్యే తటస్థ దేశాల శిఖరాగ్ర సభలో తాను చేసే ప్రసంగానికి తుది రూపురేఖలు దిద్దే కార్యక్రమంలో శ్రీ శాస్త్రి నేటి ఉదయమల్లా నిమగ్నులై యున్నారు.

వివిధ దేశాల నాయకులతో శ్రీ శాస్త్రి నేడు కూడ తన సంభాషణలను కొనసాగించారు.

అధ్యక్షుడు నాజర్‌తో శ్రీ శాస్త్రి జరిపిన సంభాషణలపై రేపు సంయుక్త ప్రకటన ఒకటి వెలువడుతుందని భారత ప్రతినిధి ఒకరు తెలియచేశారు

ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో, శ్రీ శాస్త్రి మధ్య సమావేశం జరిగేందుకు సన్నాహాలు సాగుతున్నాయి

నాల్గవ ప్రణాళికలో కోత?

మనదుల్నిబట్టి ప్రణాళికలు నిర్ణయించుకోవాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు (శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

"అభివృద్ధినిరోధక, మతతత్వ పార్టీలతో ఎన్నికల పొత్తులేదు"

కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ విధానంపై శ్రీ డాంగే స్పష్టీకరణ

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వంపై పెత్తనం వహించే గుత్త పెట్టుబడి వర్గాల అధికారాన్ని బ్రద్దలు కొట్టేందుకు అభివృద్ధికర పార్టీల ఐక్యతకై విజ్ఞప్తి

మద్రాసు అక్టోబరు 6

కేరళలో జరుగనున్న సాధారణ ఎన్నికలలో అభివృద్ధినిరోధక పార్టీలతోగాని మతతత్వ పార్టీలతోగాని కలసి కమ్యూనిస్టుపార్టీ పోటీ చేసే సమస్యేలేదని పార్టీఛైర్మన్ శ్రీ డాంగే నేడిక్కడ స్పష్టీకరించారు

గుత్తాధిపతులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగానూ, కార్మిక వర్గానికి వ్యతిరేకంగానూ, కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తూన్న విధానాలను శ్రీ డాంగే నిశితంగా విమర్శిస్తూ, అభివృద్ధికర పార్టీలు ఐక్యమవ్వవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ, ఎన్నికలలో ఓడిపోవటానికైనా సిద్ధపడతాం గాని అభివృద్ధినిరోధక పార్టీలతోనో, మతతత్వ పార్టీలతోనో కమ్యూనిస్టు పార్టీ కలసి పోటీచేయడం జరగదని అన్నారు మూసొంత కాళ్ళమీద మేం నిలబడతాం' అని శ్రీ డాంగే ఉద్ఘాటించాడు

గుత్త పెట్టుబడిదారీవర్గంచెప్పుచేతల్లో ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వం పనిచేస్తూంది ఈ గుత్త పెట్టుబడిదారీ వర్గ అధికారాన్ని బ్రద్దలు గొట్టేందుకై అభివృద్ధికర పార్టీలన్నీ ఐక్యమవ్వాలని శ్రీ డాంగే విజ్ఞప్తి చేశారు.

అయితే ఈ అభివృద్ధికర పార్టీల ఐక్యత, ఎన్నికలలో సీట్లను గెలిచేందుకు పరిమిత మయ్యే అవకాశవాద ఐక్యతగా ఉండరాదని, అదిసరియైన వేదికపై ఏర్పడాలని శ్రీ డాంగే అన్నారు.

కాంగ్రెస్‌లో గందరగోళం

మితవాదులు మధ్యస్థులు, అతివాదులూగా చీలిన కాంగ్రెసు కార్యకర్తలలో గందరగోళం వ్యాపించిందని శ్రీ డాంగే అన్నారు. గుత్తాధిపతులను పెట్టుబడిదారులను సమర్థించే మితవాదులను మధ్యస్థులూ అతివాదులూ కలిసే పక్షంలో ప్రజాదాహార్యాంశమద్దతుతో తోసివేయవచ్చు అది జరిగినపుడే కాంగ్రెసు విధానాలను ప్రణాళికను సమర్థవంతంగా అమలు పరచడంలేదని అయన వక్కాణించారు.

ఏ క్షణాన్నైనా సామ్రాజ్యవాదులతో ఘర్షణ సంభవమని జనరల్ నాసుషిన్ ప్రకటన

జకార్తా అక్టోబరు 6

"మలేషియా సభక ప్రతిపాదన ఉద్యమం అతి క్లిష్టమైన దశకు చేరింది ఇండోనేషియాకు సామ్రాజ్య వాదులతో చలన, నయా చలన వాదులతో యే క్షణాన్నైనా సంఘర్షణ ప్రారంభంకావచ్చు" అంటూ ఇండోనేషియా విదేశాంగ మంత్రి సర్వ సైన్యాధిపతి అయిన జనరల్ అబ్దుల్ హారిస్ నాసుషిన్ నిన్న తమ పైనికదినోత్సవం సందర్భంగా ఒక సందేశ పంపారు.

"1947-49 లో ఇండోనేషియాపై దండి చలనవాదులు దాడికి పూనుకున్నప్పటిలాంటి క్లిష్టదశే యీనాడు ఏర్పడిం"దని ఆయన అన్నాడు.

నాసుషిన్ ఆయుధాల కొనుగోలుకోసం ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్నారు.

ఇండోనేషియా పైనికులు యీనాడు భూస్వామ్య, చలనవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇండోనేషియా ప్రజానీకం వారికి అండగా వుంది. సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించేందుకే మనం మలేషియాను ప్రతిఘటిస్తున్నాం.

సాదటంద ఎదురుకూడదని ఆయనవక్కాణించారు.

గత 17 సంవత్సరాల కాంగ్రెసు పాలనక్రింద దేశ స్వాతంత్ర్యం పటిష్టమయిన మాట నిజమే. కొంతవరకు ఆర్థికాభివృద్ధి సాధించినమాట కూడ వాస్తవమే. అయితే ఈ ఆర్థికాభివృద్ధి ఫలితాలను ఉత్పత్తిసాధనలన్నిటిని తమ గుప్పెట్లో ఉంచుకున్న కొద్ది మంది గుత్తాధిపతులు స్వాహా చేశారని శ్రీ డాంగే విమర్శించాడు

కాంగ్రెసు పార్టీకి శాస్త్రీయ దృక్పథంగాని, సోషలిస్టు సమాజాన్ని నిర్మించేందుకు సరియైన విధానంగాని లేదు. కనీసం సౌభాగ్యవంతమైన ప్రజాస్వామ్యనిర్మాణదృక్పథంకూడా ఆ పార్టీకిలేదు. గుత్తాధిపతులు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలను కార్మికవర్గ వ్యతిరేక విధానాలను అది అనుసరిస్తున్నది కాంగ్రెసు పార్టీలోని కొద్దిమంది అభివృద్ధికర శక్తులు నిస్సహాయులై ఉన్నారు ఈ శక్తివంతమైన గుత్తాధిపతులకు వ్యతిరేకంగా వారు నిలబడలేకపోయారు అని శ్రీ డాంగే వివరించారు.

బోనస్ సమస్య

బోనస్ కమిషన్ నివేదికను ప్రస్తావిస్తూ ఇలా అన్నాడు:

5 కోట్ల రూపాయలను బోనస్‌గా వంపిణీ చేయాలన్న కార్మికుల కోర్కెలను ఈ నెల 26 శేదీలోపల ఆమోదించని పక్షంలో 2 లక్షల మంది కొంటాయి తొలికార్మికులు సమ్మె ప్రారంభిస్తారు. మహారాష్ట్రలోనూ గుజరాత్‌లోనూ కమ్యూనిస్టుపార్టీ నడిపిన ఐ.డి ఉద్యమం కార్మికవర్గ ఐక్యతను రుజువు చేసింది ఈ ఐఎన్‌టి ఉద్యమం దేశవ్యాపిత స్థాయిలో కొనసాగుతుంది.

ఎలాంటి అరాచక దర్యలకూ కమ్యూనిస్టు పార్టీవ్యతిరేకం గుత్తవ్యాపారుల దొంగనిల్వదారులకూ, అవినీతి, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యపద్ధతిలో క్రమశిక్షణాయుతంగా కమ్యూనిస్టుపార్టీ పోరాటం కొనసాగిస్తుంది. కమ్యూనిస్టుపార్టీ అలీన విధానాన్ని బలపరుస్తుంది. ఏ దేశమైనాసరే భారత దేశంమీద దుర్రాక్రమణకు ఒడిగడితే అట్టి దుర్రాక్రమణకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుంది."

కైరో మహాసభ విజయాన్ని కాంక్షిస్తూ కృశ్చేవ్ సందేశం

మాస్కో, అక్టోబరు 6

కైరోలో జరిగే అలీన దేశాల మహాసభ విజయాన్ని కాంక్షిస్తూ సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ తంతి సంపారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

కృశ్చేవ్ తన సందేశంలో ఇలా తెలియజేశారు:

"ప్రపంచాన్ని అణు యుద్ధ విధ్వంసన వైపు నెట్టే ఉన్మాదుల అట కట్టిందడానికి ప్రపంచ ప్రజానీకం సమీకృత మౌతున్నది ప్రపంచంలోని అన్ని సామ్రాజ్య వ్యతిరేక చలన వ్యతిరేక శక్తులు సాగిస్తున్న తర్కంతో సమైక్యపరిచే విధంగా తమ విధానాలను మేళవించడానికి అలీన రాజ్యాలు సంకల్పిస్తిలో ప్రయత్నింతగలవని నేను అనిస్తున్నాను."

యూథాంట్ సందేశం

కైరో అక్టోబరు 6

కైరోలో జరుగుతున్న ద్వితీయ అలీన రాజ్యాల మహాసభ, ఐక్యరాజ్య సమితికి ఇంకా ఎక్కువ బలాన్ని చేకూర్చుటకు తోడ్పడగలదని తానాశిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి కార్యదర్శి జనరల్ యూథాంట్ నేడు ఒక సందేశం పంపారు.

ఐక్యరాజ్యసమితి ప్రపంచంలో శాంతిని కాపాడేశక్తిగా రూపొందుటకు, ప్రపంచ దేశాల మధ్య సదవగాహన వృద్ధి చెందుటకు తగిన సూచనలు ఈ ద్వితీయ అలీన రాజ్యాల సమావేశం చేయగలదని తానాశిస్తున్నట్లు నాసర్‌కు పంపిన తన సందేశంలో వీరు పేర్కొన్నారు.

చెకోస్లోవాకియా అధ్యక్షుని సందేశం

శాంతి స్వాతంత్ర్యం, అభ్యుదయం, ఈ మూడు ప్రధాన లక్ష్యంకు కైరో ద్వితీయఅలీన రాజ్యాల మహాసభ తోడ్పడగలదని తానాశిస్తున్నట్లు చెకోస్లోవాకియా ప్రెసిడెంట్ ఆంటోనిన్ నొవోట్నీ నిన్న ఒక సందేశం పంపారు

సౌఫనోవాంగ్ సందేశం

హాంకాంగ్, అక్టోబరు 6

లావోస్‌లోఉన్న ఉపద్రవకర పరిస్థితి మూలంగా కైరోలో జరిగే అలీనదేశాల మహాసభలో పాల్గొనాలన్న ఆహ్వానాన్ని తమదేశం అంగీకరించలేకపోయిందని పాథెట్ లావో నాయకులు సౌఫనోవాంగ్ మహాసభకు సందేశం పంపారు.

తటస్థపక్ష ప్రధాని సౌవన్నఫౌమాగానీ లేదా వియంతియానె ప్రభుత్వమని చెప్పుకొనే ప్రభుత్వం నియమించే ఏవ్యక్తిగానీ తమ దేశానికి ప్రాతినిధ్యం వహించజాలరని సౌఫనో

(మిగతా 6 వ పేజీలో)

మధ్యప్రదేశ్‌లో కాందిశీకుల ఘాతుకం

న్యూఢిల్లీ అక్టోబరు 6

తూర్పు పాకిస్థాన్‌నుండి వచ్చి మధ్యప్రదేశ్‌లో నివసిస్తున్న కాందిశీకులు కొందరు పరిసర గ్రామాల్లో దోపిడీలు సాగిస్తున్నారని ఇక్కడకు వార్తలు అందాయి.

పరద బీభత్సం:

మహబూబ్ నగర్ జిల్లాలో రు. $1\frac{1}{2}$ కోట్లు ఆస్తి నష్టం: రెవిన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 6

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈమధ్య భారీవర్షాలవల్ల సంభవించిన వరదల మూలంగా ఒకటిన్నరకోట్ల రూపాయల మేరకు నష్టంవాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా వేసిందని రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

అంతకు వేసిన వర్షంలో గండ్లు పడిన చెరువులు, రోడ్లు మున్నగు వాటి మరమ్మతుల కయ్యే వ్యయంకూడా కలిపే వుందని ఆయన అన్నాడు.

అక్టోబర్ పన్నెండవ శేదీన భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి యిక్కడకు తప్పకవస్తారు అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌తో చాలా ప్రధానమైన విషయాలను గురించి మాట్లాడటం జరుగుతుందని ఆయన చెప్పారు.

శ్రీ శాస్త్రి కైరోనుంచి తిరిగివస్తూ 12 వ శేదీన కరాచీలో దిగుతారు. ఆ సందర్భంలోనే అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకుంటారు.

సరళ సాగర్ డామ్ పూర్తిగా ధ్వంసం

హైదరాబాద్, అక్టోబరు 6

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రధాన పాగు బడి నీటి చెరువు సరళా సాగర్ మొన్నవచ్చిన వరదవల్ల పూర్తిగా ధ్వంసమై పోయింది. సుమారు 20 వేల ఎకరాలలో పంట నాశనమైంది. సరళా సాగర్, ఇంకా ఇతర చెరువులకు వదిలగండ్లు వలన వనపర్తి పట్టణంలో సగభాగాన్ని వరద ముంచివేసింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి మునిగి పోయాయి. రోగులను వేరే చోటికి తరలించారు.

వనపర్తి పట్టణంలో కలరా వ్యాపించింది. వ్యాధిసోకి ఒకరు మరణించారు.

వనపర్తిలో సుమారు 200 యిండ్లు వరదకు నష్టపడ్డాయి. అనేక వేల పశువులు కొట్టుకొని పోయాయి.

రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చి ఈ వివరాలను తెలియజేశారు. పెద్దెంబరు 29 వ శేదీన 24 దుక్కుల వర్షం కురిసిందనీ, ఈ ప్రాంతాలలో ఇంతవరద నీరత్సం ఎన్నడూ కలుగలేదనీ అన్నాడు. ఇంతవరకు అందిన వార్తలను బట్టి 60 చెరువులకు గండ్లు పడ్డాయనీ, ప్రభుత్వం ఇక్కడ వరద బాధితులకు సహాయం నిమిత్తం 1 లక్ష రూపాయలు పంపామనీ, భూమి శిస్తు రెమిషన్ యివ్వబడితుందనీ తక్కావీ రుణాల వసూళ్లు నిలిపి వేయబడితాయనీ అన్నాడు.

రోడ్లకు గండ్లు పడ్డాయి 12 వతువులు, వంద గొర్రెలు వరదపాలయ్యాయి చెరువులు తెగడం మూలంగా పీరు లేనందున 20 వేల ఎకరాల పంట ఎండిపోయే ప్రమాద మున్నదని మంత్రి చెప్పారు. తక్షణ నివారణ తర్యలు

(మిగతా 6 వ పేజీలో)

సాంఘిక ప్రణాళికలో కోత?

న్యూఢిల్లీ, అక్టోబరు 6

ఆర్థిక ప్రణాళికలో కోతపడ్డ తరువాత సాంఘిక ప్రణాళికలో కోత పడుతుందని ఇక్కడ వర్తమానాలు వస్తున్నాయి.

ఆర్థిక ప్రణాళికలో కోతపడ్డ తరువాత సాంఘిక ప్రణాళికలో కోత పడుతుందని ఇక్కడ వర్తమానాలు వస్తున్నాయి.



ప్రవాహానికి కొట్టుకువచ్చి చెట్టు నాశ్రయించిన ఒక ఇంటి శిథిలావశేషం

విశాలాంధ్ర

ప్రణాళిక కుదింపు

నాలుగో ప్రణాళిక లక్ష్యాలను కుదించాలనే వాదన మితవాదపక్షాలు మొదటినుండీ చేస్తున్నాయి. కేంద్ర మంత్రి సంజీవరెడ్డిగారిపుడీ వాదనకు వంత పలుకుతున్నారు

నాలుగో ప్రణాళిక లక్ష్యం 16 వేల కోట్లుగా మాత్రమే ఉండాలనే అభిప్రాయాన్ని మీరు వెలిబుచ్చిన మాట నిజమేనా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా "ముందు వనరుల సంగతి ఆలోచించుకొని ఆ తర్వాత లక్ష్యాల సంగతి ఆలోచించుకోవాలి" అని ఆయన సమాధాన మిచ్చారు మూడో ప్రణాళికలో సాధించు దామనుకున్న ఉక్కుఉత్పత్తిలక్ష్యాన్ని సాధించటం సాధ్యం కాదని, బొకారో నిర్మాణంలో జరిగిన ఆలస్యమే అందుకు కారణమని కూడా ఆయన అన్నారు.

వనరుల సంగతి ఆలోచించి ఆ తర్వాత లక్ష్యాలను నిర్ణయించుకోవాలనే వాదన పైకి వాస్తవికంగా కన్పడవచ్చు కాని, ఈ వాదన ప్రకారమే ఐతే మన ప్రణాళికల ద్వారా ఇంతవరకూ సాధించిన అభివృద్ధికూడా సాధ్యమయ్యేదికాదు అనే వాస్తవాన్ని గుర్తించటం అవసరం

దేశాన్ని సాధ్యమైనంత త్వరలో ఆర్థికంగా అభివృద్ధి చేయాలనేది ప్రణాళికల లక్ష్యం కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో నిర్మించటం ద్వారానే స్వతంత్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమనే గుర్తింపు ప్రణాళికకు మూలాధారం. ఈ గుర్తింపుతోనే రెండో ప్రణాళికలో ఉక్కు కర్మాగారాల స్థాపనను భారత ప్రభుత్వంతలపెట్టింది ప్రభుత్వరంగంలో భిలాయ్ కర్మాగార నిర్మాణానికి సోవియట్ తోడ్పడడంతో ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమాభివృద్ధికి అంకురార్పణ అయింది ఆ పిమ్మట దుర్గాపూర్, రూర్కెలా కర్మాగారాలు ఏర్పడ్డాయి

భారీ కర్మాగారాల నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని, ధనాన్ని విదేశాల నుండి తెచ్చుకోక తప్పదు కాగా దేశంలోని వనరులను కూడా ప్రభుత్వం పూర్తిగా సమీకరించాలి ఇలా సమీకరించే సందర్భంలో పేద ప్రజలపై పన్నుల భారాన్ని పెంచటం కాక, అధిక లాభాలద్వారా ధనిక వర్గాలు ఆర్జిస్తున్న సంపదను ప్రభుత్వం సేకరించాలి

భారత ప్రభుత్వం దేశీయ వనరుల సేకరణలో పై పద్ధతి అవలంబించక ప్రజలపై పన్నులభారం అదే పనిగా పెంచుతూ ఉన్నందున ప్రణాళిక లంటేనే పన్నులభారం అనే దురభిప్రాయం ప్రజలలో కలుగుతున్నది. ఆ మనస్తత్వాన్ని అవకాశంగా తీసుకుని అసలు ప్రణాళికలనే కుదించివేయాలనే వాదనను స్వతంత్రపార్టీవంటి మితవాద పార్టీలు పొగిస్తున్నాయి.

ఆదే వాదనను కాంగ్రెసు మంత్రి శ్రీ సంజీవరెడ్డి పునశ్చరణ చేయటం విచారకరం.

ఆంధ్రలో భూమి పన్ను విధింపు ఇప్పటికే గరిష్ఠ స్థాయిలో ఉన్నది గనుక, ఇక అదనంగా ఆదాయాన్ని పెంచటం అసాధ్యం అని శ్రీసంజీవరెడ్డిగారు రైతాంగం పట్ల ఎంతో అభిమానం ప్రదర్శిస్తూ అంటున్నారు

అదనపు భూమిశిస్తు మినహా ఆదాయం సేకరణకు మరో మార్గమే లేదనే వాదన పూర్తిగా అర్థరహితం.

నైజాం వంటి నవాబులకు ఏటా కేంద్రం చెల్లించే కోటాది రాజభరణాలను వాయిదా వేయవచ్చు అదాయపు పన్ను, తదితర పన్నుల ఎగవేత వలన కేంద్రానికి వందలకోట్లు నష్టం వస్తున్నదని ప్రభుత్వ మే అంగీకరిస్తున్నది ఈ పన్నులను పకడ్బందీగావసూలు చేయవచ్చుగదా, బ్యాంకులను జాతీయం చేసినట్లయితే, అహార ధాన్యాలధరలను కంట్రోలు చేయటానికి మాత్రమే గాక, ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం కూడా వస్తుంది అలాగే ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని, నూనె పరిశ్రమలను జాతీయం చేయడం వంటి చర్యలు ఎన్నో తీసుకోవచ్చు.

దేశీయమైన వనరుల సంపాదనకు ఇన్ని మార్గాలుండగా వీటన్నిటినీ మరుగుపరచి, భూమిశిస్తు ఆదాయమే వనరుల సేకరణకు ముఖ్యమయినట్లు ఆ విషయంలో ఇదివరకే గరిష్ఠ సాయిని చేరుకున్నాము గనుక ఇక ప్రణాళికలను కుదించటం మినహా మార్గమే లేనట్లు శ్రీ సంజీవరెడ్డి వాదించటం ఆశ్చర్యకరం.

నాలుగో ప్రణాళికా లక్ష్యం. 24 వేల కోట్లు ఉండాలనేదే తొలి ప్రతిపాదన ఇప్పుడు ఆలక్ష్యంనుండి కిందికిదిగి ప్రణాళికా సంఘం 21 వేల 5 వందల కోట్ల లక్ష్యాన్ని స్వీకరించినట్లు తెలుస్తున్నది

ఈ మొత్తాన్ని 18 కి వేల కోట్లకే పరిమితం చేయాలని ఆర్థిక మంత్రి కృష్ణమాచారి వాదిస్తున్నట్లు వింటున్నాము సంజీవరెడ్డిగారు ఈ మొత్తాన్ని 16 వేల కోట్లకే పరిమితం చేయాలంటున్నారు.

24 వేల కోట్ల లక్ష్యం స్వీకరిస్తేనే జాతీయాదాయంలో 6 శాతం అభివృద్ధి సాధ్యం అవుతుంది. 18 వేల కోట్లకో లేక 16 వేలకోట్లకో ప్రణాళికను కుదించినట్లయితే, అభివృద్ధి వేగం మరింత తక్కువగా ఉండగలదు

మూడో ప్రణాళికాంతానికి 15 మిలియన్ 30 లక్షలమందికి ఉద్యోగవసతి ఏర్పడగలదని ప్రభుత్వ అంచనా ఈ లక్ష్యం నెరవేరడమే అనుమానాస్పదం ఒకవేళ ఈ లక్ష్యం నెరవేరినప్పటికి మూడవ ప్రణాళికాంతానికి ఇంకా 1 కోటి 20 లక్షల మంది నిరుద్యోగులు ఉండనేవుంటారు వీరందరికి నాలుగో ప్రణాళికలో ఉద్యోగవసతి కల్పించవలసి వుంటుంది

కనుక నాలుగవ ప్రణాళికా లక్ష్యాలను కుదించే ప్రయత్నం దేశాభ్యుదయానికే హానికరమైనది.

అంతే కాదు, ప్రణాళికలనిర్వహణలో ముఖ్యమైన మార్పులురావాలి

విదేశీ గుత్తపెట్టుబడులను జాతీయం చేయటం, దేశీయ గుత్తపెట్టుబడులను అదుపులో పెటటం వంటిఅత్యవసర చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి బ్యాంకులు,ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయడం వంటి చర్యలు పై అంశంలో అంతర్భాగాలు

అలా జరిగితేనే ప్రణాళికల నిర్వహణ ఫలితంగా ప్రజలపై మాత్రమే భారం ఎక్కువయ్యే పరిస్థితి మారుతుంది ప్రణాళికల ఫలితాలు సామాన్య పౌరునికి లభిస్తాయి

బొకారో కర్మాగారం విషయంలో జరిగిన జాప్యం ఉక్కు ఉత్పత్తి లక్ష్యం నెరవేరక పోవటానికి ముఖ్య కారణమని శ్రీ సంజీవరెడ్డి గారంటున్నారు

బొకారోకు అమెరికా సహాయం చేస్తుందనే ఆశతో భారత ప్రభుత్వం నాలుగేండ్లు ఎదురు చెన్నులు చూడటమే ఆలస్యానికి కారణమనేది స్పష్టం ఆ అంశాన్ని శ్రీ సంజీవరెడ్డిగారువిజంగా గుర్తించినట్లయితే, అయిదో ఉక్కు కర్మాగారం విషయంలో, నెలల తరబడి తిరిగి ఎందుకు జాప్యం చేయాలి? ఈ కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించాలనే విషయమై అంతిమనిర్ణయాధికారాన్ని అమెరికన్ నిపుణుల సంఘానికి ఎందుకు వదలాలి?

విశాఖ ప్రాంతంకంటే హాస్పేటు ప్రాంతం ఉక్కుకర్మాగార స్థాపనకు అనువుగాఉంటుందనిఅమెరికన్ నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు కాజా వార్త అంతేకాదు. ఈ కర్మాగారంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడితోపాటు, భారతీయ ప్రైవేటు పెట్టుబడిదారులకు కూడా వాటా వుండాలని అమెరికన్లు వాదిస్తున్నారట. ఆ ప్రతిపాదన అంగీకరిస్తే అయిదో ఉక్కు కర్మాగారంలో ప్రభుత్వ వాటా 40 శాతం మాత్రమే అవుతుంది. ప్రభుత్వ రంగంలోఉక్కు కర్మాగారాలు ఏర్పాడాలనే ప్రభుత్వ విధానం దెబ్బతింటుంది.

బొకారో విషయంలోనూ ఇలాంటి పేచీనే అమెరికన్లు అభిక్షణంలో లేవనెత్తుతుంది, దాంతో నాలుగేండ్ల విరీక్షణ వృధాకావటం జరిగింది. రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకై జరుగుతున్న చర్చలలోనూ అమెరికన్లు ఇదేవిధమైన ప్రతిపాదన చేస్తున్నారు

తమతోపాటు భారతీయ ప్రయివేటు పెట్టుబడిదారులను కూడా ఉక్కు పరిశ్రమలో ప్రవేశ పెట్టి, ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచాలనేది అమెరికన్ల లక్ష్యం

ఈ ధోరణిని కేంద్ర ప్రభుత్వం, గట్టిగా ప్రతిఘటించవలసింది పోయి మౌనం వహిస్తున్నది

ప్రణాళికా లక్ష్యాలను కుదించాలనీ, కీలక పరిశ్రమల్లో ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచాలనీ,జరుగుతున్న ఈ యత్నాన్ని ప్రజాతంత్రవాదులందరూ తీవ్రంగా వ్యతిరేకించవలసి ఉంటుంది

శేషం కోపేన హారయేత్

'జనశక్తి' నిందారోపణలోని బండారం

ఉన్నమాటంటే ఉలుకెక్కువ కంటారు, కోపోద్రేకులైన వారికి ఉచితానుచిత జ్ఞానం శూన్యమంటారు.

విశాలాంధ్ర' వెస్టెంబరు 30 వ తేదీ సంచికలో "పోటీ నాయకుల మధ్య విభేదాలు' అనే శీర్షికతో ఒక వ్యాసం వెలువడింది. కేరళ ఎన్నికలలో అనుసరించాలిసిన ఎత్తుగడలు, అంతర్జాతీయ కమ్యూనిస్టు పుద్యమంలో సిద్ధాంత తర్కలు వగైరా విషయాల్లో పోటీపార్టీ నాయకులమధ్య వచ్చిన విభేదాలను గురించి ఆ వ్యాసం చర్చించింది. పోటీపార్టీ కేంద్ర కార్యవర్గం ఆగస్టునెల 28 నుంచి 29 వరకు ఢిల్లీలో జరిగింది అందుచేత 'విశాలాంధ్ర'లో వ్యాసం ప్రకటించేనాటికి ఢిల్లీ సమావేశం జరిగి నెలరోజులకు పైగా గడచిపోయింది.

కాబట్టి పోటీపార్టీ కార్యవర్గ సమావేశాన్ని గురించి వచ్చిన వివిధ వర్తలను, పత్రికల వ్యాఖ్యానాలను పాఠకులంగా పరిశీలించిన తరువాత, ఢిల్లీలోని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంనుంచి అందిన సమాచారంతో పోల్చుకున్న తరువాతనే 'విశాలాంధ్ర'లో వ్యాసం ప్రకటి దమిందీ.

ఆ నెలరోజుల్లోను తమ సమావేశాన్ని గురించి 'లింక్' 'స్టేట్స్‌మన్' వగైరా పత్రికలు ప్రచురించిన రిపోర్టులు, వ్యాఖ్యానాలు సరికాదని అబద్ధాలని పోటీ పార్టీ నాయకులెవరూ మాకు తెలిసినంతవరకు - అందించలేదు కాని విశాలాంధ్రలో వ్యాసం ప్రకటించాక అక్టోబరు 3 తేదీ జనశక్తిలో పోటీపార్టీ నాయకులు శ్రీ సుందరయ్యగారు ఒక ప్రకటనచేశారు.

ఢిల్లీ సమావేశాన్ని గురించి 'విశాలాంధ్ర' వ్రాసిందంతా కట్టు కథలనీ". "వచ్చి అబద్ధాలనీ" అంటూ సుందరయ్యగారు ఖండ వ్రాశారు.

'విశాలాంధ్ర పత్రిక అభ్యుదయ పత్రిక అని క్రమిందకుండా, అది నేడు వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక పత్రికయాని ఎలాంటి వచ్చి అబద్ధాలనైనా ప్రచారంలోపెట్టడానికి వెనుదీయదని. మన కమ్యూనిస్టుపార్టీని అన్నివిధాల నాశనం చేయడానికి పూనుకొని పనిచేస్తున్న శత్రువు పత్రిక యని" శపించారు.

"లింక్"పత్రిక అగస్టు 30తేదీ సంచికలో ప్రకటించబడిన తప్పుడు రిపోర్టునే' విశాలాంధ్ర వెస్టెంబరు 30 తేదీ వ్యాసంలో ప్రకటించినట్లుగానూ, "కక్కిన కూటికే ఆశపడిందనీ" ఆపోహించుకూ సంపాదకుడు వ్యాఖ్యలో పహా ఎకాకీర్తికరో సుందరయ్యగారి ప్రకటనను 'జనశక్తి' ప్రచురించింది

జనశక్తి పోటీపార్టీ మహానాయకులుగాని, జనశక్తి సంపాదక మహాశయులుగాని తమ ఆదేశంలో రాయు చేస్తున్న ఖండన మండనలు నమ్మశక్యంగా పుంటాయో లేదో ఆలోచించినట్లు కన్పించడం. కనీసం 'లింక్" పత్రిక ఏమే సంచికల్లో తమ పార్టీని గురించి ఏమే విషయాలు వచ్చాయో వెనక్కితిరిగి చూసుకున్నట్లు కూడా కనిపించదు గట్టిగా తడిశే తమ అనుచరవర్గం సంతోషించుటుందేమోగాని తప్పులు పునరావృతమవుతుంటే ఆదరదిశే తమ వాదనల్నీ పేకమేడవలే కూలిపోతాయన్న 'కనీస ఇంగితజ్ఞానమైనా' ప్రదర్శించలేక పోయారు పాపం!

ఏది కట్టుకథ

ఉదాహరణకు 'లింక్' 30 తేదీ సంచిక అచ్చయ్యేది 28 తేదీనే కాబట్టి తమ సమావేశాన్ని గురించి 'లింక్' పత్రికరిపోర్టుఅంతకు ముందే అల్లిన కట్టుకథ అని శ్రీ వారి వాదన. ఆ కట్టుకథనే విశాలాంధ్ర ప్రకటించిందని మరొక వింవారోపణ. ఇంతకీ వాస్తవం ఏమిటి?

ఆగస్టు 30 తేదీ "లింక్" సంచికలో "లెఫ్టు కమ్యూనిస్టు లెఫ్టు బీట్" అనే శీర్షికతో వ్యాసమున్నమాట నిజమే బతే దాంలో పోటీపార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశం ఢిల్లీలో ప్రారంభమయిందనీ. ఆ హారధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ దాంగే నాయకత్వాన జరిగిన సత్యాగ్రహోద్యమాన్ని చర్చించిందనీ, ఆ విషయంలో పోటీపార్టీ వెనుకబడి పోయిందనే భావం వ్యక్తమయిందనీ, అందుచేత ఆగస్టు 31తేదీన ఒకరోజు సత్యాగ్రహం చేయాలని నిర్ణయించిందనీ వ్రాసింది నంబూద్రిపాద్ రాజకీయ నిర్మాణ రిపోర్టును గురించి కేరళ ఎన్నికలలో అవలంబించాల్సిన వైఖరిని గురించి చర్చించబోతున్నారని వ్రాసింది. మాస్కోలో జరుగనున్నఅంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశాన్ని గురించినచర్చను ఎజెండాలోచేర్చలేదనీ పెకింగ్ నాయకత్వాన ప్రత్యామ్నాయ అంతర్జాతీయ మహాసభ జరపాలనే సూచనను బలపడుతున్నదన్న వార్తను లెఫ్టు' నాయకులు కొందరు అబద్ధమని (బోగస్) నిరాకరించారనికూడా వ్రాసింది.

అంతేగాని అగస్టు 30 వ తేదీ లింక్ పత్రిక ఇతర నిర్ణయాలను గురించి వ్రాయనేలేదు ఆహార సమస్యపై చర్చను మాత్రం ప్రస్తావించింది విశాలాంధ్ర వ్యాసంలో ఆహార సమస్యపై నిర్ణయాలనుగురించి వ్రాయనేలేదు కేరళ ఎన్నికలను గురించి. సిద్ధాంత విభేదాలను గురించి. సంబూద్రిపాద్ రిపోర్టును గురించి పోటీపార్టీ నాయకులమధ్య విభేదాలను విశాలాంధ్ర వ్యాసం వరిశీలించింది

అందుచేత ముందుగానే అల్లిన కథను 'లింక్' 30 తేదీ సంచిక ప్రకటి దమా లేదు ఆ 'కట్టుకథనే" విశాలాంధ్రప్రకటించి"కక్కిన కూటికి ఆశించిన ని వాదించడం అక్కను వెళ్లబోసు కోవడం తప్పితే సహేతుకమూ కాదు.

ఆరోపించేవారి బుద్ధి పొరపాటును మాత్రమే దోకకం చేస్తుంది ఏ మాత్రం వివేకం, సౌశీల్యమున్నా ఆ మహానీయులు వచ్చాక్షాం వెల్లడించవలసి వుంటుంది.

సెప్టెంబరు 6 కథనం

జనశక్తి సమావేశం ముగిసిన తరువాత వెలువడిన సెప్టెంబరు 6 వ తేదీ సంచికలో "లింక్" పత్రిక పోటీపార్టీ కార్యవర్గం కేరళ ఎన్నికలు, సిద్ధాంత తర్కలు వగైరాలపై చేసిన నిర్ణయాలను గురించి సుందరయ్యగారి లొస్మ్యతోసహా వ్రాసింది. పోటీ పార్టీ నాయకులలో సెంట్రిస్టులకు లెఫ్టిస్టులకు మధ్య వచ్చిన తర్కనభేదాలను గురించి వ్రాసింది.

అందుచేత పోటీ పార్టీ నాయకులు సుందరయ్యగారూ, జనశక్తి సంపాదకులూ విశాలాంధ్రలో సమావేశంలో విభేదాలు రానేరాకపోతే 'లింక్' పత్రిక సెప్టెంబరు 6వ తేదీ సంచికలోని రిపోర్టు శుద్ధ అబద్ధమని ప్రకటించి వుండవలసి ది. 'లింక్' పత్రికలోని రిపోర్టు వంటి దానినే స్టేట్స్‌మన్ పత్రిక కూడా ప్రకటించింది. అంతేగాక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సాగుతోన్న తర్కలలో శ్రీ నంబూద్రిపాద్, జ్యోతిబాసులాంటి సెంట్రిస్టుల పైఖరికి, సుందరయ్యగారి వంటి లెఫ్టిస్టుల పైఖరికి గల వ్యత్యాసమనుందని జగమంతా ఎరిగిన సంగతే, అలాగే చైనాదాది విషయంలోనూ విభేదాలున్నాయి. వారు ప్రకటించిన, ప్రకటించుతున్న డాక్యుమెంటులో ఆ విషయాన్ని దాటుతున్నాయి ఈ కారణార్థాలన్ను అక్టోబరు 3 వ సంచికతో పాటుగానే శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయాల పరిశీలన అనే అమలు ధ్యాన్నికూడా 'జనశక్తి' పంచిపెట్టింది అందుచేత ప్రత్యేకంగా పని పెట్టుకొని "కట్టు కథలు" అల్లవలసిన అవసర మేముంది?

కక్కినకూటికి ఆశించేదెవరు?

'లింక్' పత్రికనుండి "తప్పుడురిపోర్టును" ప్రకటించి, విశాలాంధ్ర పత్రిక కక్కినకూటికి ఆశించిందని' 'జనశక్తి' సంపాదకులు ఆరోపించారు, ఇతర పత్రికల నుండి తమ అభిమతానికి తగిన రిపోర్టులుంటే జనశక్తి సంపాదకులు కూడా స్వీకరించుతున్నారు.

ఉదాహరణకు సెప్టెంబరు 28 తేదీ జనశక్తిలో "కృష్ణమేనన్ ముఖ్య మంత్రిగా కేరళలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడేతీరుగే కాంగ్రెసు బలపడుతుందనే అసత్యవార్తను మెయిల్ పత్రికలోని పెట్రిన్స్ ఢిల్లీ లేఖ నుండి 'జనశక్తి' ఉట్టికించింది.

తమ్ముడూ! నీవు చేసే తెలివితక్కువ పిల్లు నీకే తగులుతుందని ఎన్నడైనా ఆలోచించావా? ప్రతిపక్షం కాపమైతే మన శత్రువు లంతా ఏనాడో నశించిపోయి వుండేవారు.

చైనా ఆరోపణలకు భారతప్రభుత్వం నిరాకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6

సిక్కిం సరిహద్దు గుండా భారత సైన్యాలు తమ భూభాగ లోనికి ప్రవేశించాయనీ, నాథులా కనుమకు తమ సైనిక సైనిక కట్టడాలను నిర్మించుతున్నవనీ చైనా ప్రభుత్వం యిటీవల చేసిన ఆరోపణను పట్టి అభూత కల్పనలు అంటూ భారత ప్రభుత్వం నిరాకరించింది.

సిక్కిం-టిబెట్‌ల మధ్య సృష్టంగా నిర్ణీతంచబడిన సరిహద్దు వుంది. భారత సైన్యాలు యీ సరిహద్దును యే నాడు అతిక్రమించ లేదు అని భారత ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు

ఆగస్టు 12, 14 తేదీల మధ్య భారత సైనికులు యీ సరిహద్దును ఉల్లంఘించారని చైనా ప్రభుత్వం సెప్టెంబర్ 23 న భారత ప్రభుత్వానికి ఒక నిరసన లేఖ పంపింది

చైనా గత జనవరిలో కూడా యిలాంటి ఆరోపణలనే చేసింది,

సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతను కొనసాగించే ఉద్దేశంతోనే వారుమనదేశంపై యిలాంటి ఆరోపణలను వదే పదే వల్లిస్తున్నారని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్‌సంస్థే విచారణ జరపాలట

న్యూఢిల్లీ, అక్టోబరు 6

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్, మరికొంతమంది రాష్ట్ర మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు అసత్యమనీ చెబుతూ ఒరిస్సా కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ప్రతినిధివర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌ను కల్సుకొని విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ అవినీతి ఆరోపణలపై విచారణ ప్రభుత్వం కాక కాంగ్రెస్ సంస్థ జరపాలని విజ్ఞప్తి పత్రంలో కోరబడినట్లు తెలుస్తున్నది

రాష్ట్రముఖ్యమంత్రి మరికొంతమంది మంత్రులపై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వ అధికారులు దర్యాప్తు జరపటాన్ని వీడు తీవ్రంగా విమర్శించినట్లు తెలుస్తుంది.

కైరోకు సేకొటోరె రాక

టోకియో, అక్టోబరు 6

ఆఫ్రో ఆసియా రాష్ట్రాల శిఖరాగ్ర మహాసభలో పాల్గొనేందుకు గినియా అధ్యక్షుడు సేకొటోరె నేడు కైరో వచ్చారు అధ్యక్షుడు నాజర్ విమానాశ్రయంలో వారికి స్వాగత మిచ్చారు

ఈరోజుసాయంత్రి, లెబనాన్ అధ్యక్షులుకూడా శుక్రవారం వారానేడుకు కైరో వచ్చారు వారికి కూడా అధ్యక్షులు నాజర్ విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

వరద నష్టాలు:

ఇళ్లు కోల్పోయినవారికి రు. 200 చొప్పున సహాయం

కలెక్టర్ల అధికారాలను హెచ్చిస్తూ ఆంధ్ర మంత్రివర్గ నిర్ణయం

హైద్రాబాద్, అక్టోబర్ 6

ఇటీవల సంభవించిన వరదలలో ఇళ్లు వాకిలు కోల్పోయినవారికి రు 200/-వరకు సహాయం యివ్వడానికి కలెక్టర్లకు అధికారాన్ని హెచ్చించుటకూ ఆంధ్ర మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

బట్టలు, యింటి సామాగ్రి మొదలయిన వన్నీ పోగొట్టుకొని కట్టుబట్టలతో మిగిలిన వారికి తక్షణ సహాయం అందజేయ వలసిందిగా జిల్లా కలెక్టర్లను వీరు ఆదేశించారు.

ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం, పంటల నష్టాల గురించి వివరంగా రిపోర్టులు పంపాలని కూడా కలెక్టర్లకు తెలియజేశారు

కొన్ని వరద ప్రాంతాలలో వర్షకాలం వచ్చిన మంత్రుల అభిప్రాయాలను నిన్న తరువాత సుమారు 6 లక్షల ఎకరాలకు గణనీయంగా నష్టం జరిగిందనీ, మరో 6 లక్షల ఎకరాలకు కొంతవరకు నష్టం జరిగిందనీ మంత్రివరం భావించుతూ ది. రెవిన్యూ ఉద్యోగులు సహాయంతోనూ కలెక్టర్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఉద్యోగుల సహాయ మూతా తీసుకొని నెలకు 12వ తేదీకి ముందుగానేనివేదికలుపంపాలని నిర్ణయించారు. అవసరం మంత్రివర్గం తిరిగి సమావేశమై వరదబాధితుల సహాయార్థం తీసుకోవలసిన దర్యాప్తుగురించి ఆలోచిస్తాడు.

పాగుసిటి వరదలకు జరిగిన నష్టంగురించి రోడ్లు, ప్రభుత్వ భవనాలకు జరిగిన నష్టం వరదదెబ్బతిన్న ప్రాంతాలలో అంటువ్యాధులు వ్యాపించకుండా తగు తర్యలు తీసుకోవాలనీ, మందులు సరఫరా చేయాలనీ, ప్రజారోగ్యశాఖను మంత్రివర్గంవారు ఆదేశించారు

అక్టోబరు 18 వ తేదీన వరద నష్టాలను గురించి ఆహార పరిస్థితి గురించి పరిశీలించడానికి కలెక్టర్ల సమావేశం జరుపడానికి నిశ్చయించారు. వరద బాధితులకు తమ సానుభూతిని తెలిపారు.

మద్దికెర సంఘటన

మద్దికెరలో 33 స్కూలుపిల్లల మరణం విషాహారం తినడం వల్ల కాదనీ, కలరా వ్యాధి వలననే మరణించారనీ రాష్ట్ర ఆరోగ్యశాఖాధికారి, కర్నూలు జిల్లా కలెక్టరు వివేదికలను మంత్రివరం భావించుతూ ది. రెవిన్యూ ఉద్యోగుల సహాయంతోనూ కలెక్టర్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఉద్యోగుల సహాయ మూతా తీసుకొని నెలకు 12వ తేదీకి ముందుగానేనివేదికలుపంపాలని నిర్ణయించారు. అవసరం మంత్రివర్గం తిరిగి సమావేశమై వరదబాధితుల సహాయార్థం తీసుకోవలసిన దర్యాప్తుగురించి ఆలోచిస్తాడు.

పాగుసిటి వరదలకు జరిగిన నష్టంగురించి రోడ్లు, ప్రభుత్వ భవనాలకు జరిగిన నష్టం వరదదెబ్బతిన్న ప్రాంతాలలో అంటువ్యాధులు వ్యాపించకుండా తగు తర్యలు తీసుకోవాలనీ, మందులు సరఫరా చేయాలనీ, ప్రజారోగ్యశాఖను మంత్రివర్గంవారు ఆదేశించారు

అక్టోబరు 18 వ తేదీన వరద నష్టాలను గురించి ఆహార పరిస్థితి గురించి పరిశీలించడానికి కలెక్టర్ల సమావేశం జరుపడానికి నిశ్చయించారు. వరద బాధితులకు తమ సానుభూతిని తెలిపారు.

ఫాతిమా జిన్నా పోటీతో ఆయూబ్ గంగవెర్రులు

పాకిస్తాన్‌లో ప్రతిపక్షాల ఐక్యతా ప్రభావం

కరాచీ, అక్టోబరు 6

నిన్నరాత్రి పాకిస్తాన్ అధ్యక్షపదవికి పోటీ చేస్తున్న శ్రీమతి ఫాతిమాజిన్నా తాను పాకిస్తాన్‌ను ధ్వంసం చేయబూనుకొన్నట్లు అయూబ్‌ఖాన్ చేసిన ఆరోపణను ఖండించారు

"నా సోదరుడు కాయిదే ఆజమ్ మహమ్మద్ అలీ జిన్నాకు శాశ్వత స్మారక చిహ్నం అవదగిన పాకిస్తానును నేను ధ్వంసంచేస్తున్నానను కోవడం కూడా పూహకు అతీతం. నా సోదరుని కృషిలో నా పాత్ర కూడా కొంచెం వుంది."

గత శుక్రవారంనాడు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ లాహోర్‌లో పత్రికా విలేకరుల సభలో మాట్లాడుతూ ఖాయదే ఆజం సోదరికావడం చేత శ్రీమతి జిన్నా చాలా పూజనీయ వ్యక్తి అనీ, కాని అంత మాత్రంచే పాకిస్తానును ధ్వంసం చేసే హక్కుగాని విధ్వంసానికి ఉపకరణంగా వినియోగపడడానికి సంసిద్ధమయ్యే హక్కుగాని' అమెకు లేదన్నారు.

అదే సభలో అయూబ్‌ఖాన్ 'శ్రీమతి జిన్నాను ఓడించడం బహు సులభం" అన్న మాటకు సమాధానమిస్తూ అమె ఇల్లాలు అన్నారు.

'ఇంక నేం? మరి విచారం ఎందుకూ? జయాపజయాలను గురించి చెప్పవలసింది నేనుకాదు ప్రజలు.

శ్రీమతి జిన్నా ఉపన్యసిస్తున్న తీరును తగ్గు పరిచేటందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు.

అమె ఉపన్యసిస్తూండగా కొంతమంది జిన్నాపై ఆక్రోశించేటందుకు "కంగారా నాట్యం ప్రారంభించారు. కాని శ్రీమతి జిన్నా తమ పుణ్యాసాన్ని విడువలేదు తరువాత కొంతసేపటికి పోలీసులు వచ్చి ఆ నాట్యకారులచుట్టూ వలయంగా ఏర్పడి తొలివేశారు.

పాక్ అధ్యక్ష పోటీకి శ్రీమతి ఫాతిమా జిన్నా

ప్రతిపక్షాల ఏకగ్రీవ నిర్ణయం

ప్రత్యేకత

సెప్టెంబరు 17వతేదీన పాకిస్తాన్‌లోని ప్రతిపక్ష పార్టీలన్నీకలిసి శ్రీమతి ఫాతిమాజిన్నాను పాకిస్తాన్ అధ్యక్షపదవికి తమ అభ్యర్థిగా ఎన్నుకొన్నాయి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావడమూ, శ్రీమతి జిన్నా అధ్యక్ష పోటీకి నిలవడడానికి అంగీకరించడమూ దాని ప్రభావమనియాలు. దేశంలోని ప్రజాతంత్రోద్యమంలో ఒక మాతవడక అరంభమయిందని చెప్పాలి

1960 రాజ్యాంగంలోని రాజకీయ హక్కులను ప్రజలకు విస్తృతంచేస్తూ అయూబ్‌ఖాన్ ప్రకటన చేశాక. అంతవరకు సైనికశాసనం క్రింద విచ్ఛిన్నమయి, అణగివున్న రాజకీయ పార్టీల కార్య క్రమాలుమళ్లా ప్రారంభమైనాయి. అర్థనెస్సులలో అణదాబడ్డ ప్రయత్నాలు విపులమై అయూబ్ తానే ఒక పార్టీలోచేరి, దాని అధ్యక్షుడయ్యాడు.

సైనిక శాసనం ఎత్తివేసినప్పటినుంచీ ప్రభుత్వంయొక్క అసంతృప్తి, వ్యతిరేకత ఏర్పాయాలో కనబడుతూనే వున్నాయి కాని ప్రతిపక్ష పార్టీలలోని అనైక్యత అయూబ్‌ఖాన్‌కు బలంగా వుంటూ వచ్చింది. సిద్ధాంత భేదాలు విధానాలలో, ముఖ్యంగా తటస్థ విదేశాంగ విధానం విషయంలో భేదాభిప్రాయాలూ దానిని కలవనియకుండా విడదీసి వుంచుతున్నాయి

ఇప్పుడు ఏదో ఒక్క విషయంలోనైనా ప్రతిపక్షాలలో ఏకాభిప్రాయం కుదరడం అయూబ్‌ఖాన్‌కు చికాకు కలిగిస్తుంది. అంతకలిసి ఒక వ్యక్తిని ఎన్నుకోవడమేకాదు. శ్రీమతి ఫాతిమాను ఎన్నుకోవడం! అమెను గూర్చి అయూబ్‌ఖాన్ చేసినంత దోషాలుఎంత లేదు, పాకిస్తాన్ నిర్మాత కాయదే ఆజమ్ జిన్నాకు అమె సోదరి. అయనతో సహకరించి పనిచేసినదేను, ప్రజం కామెయెడ చాలా గౌరవం వుంది.

శ్రీమతి జిన్నాను ఓడించడానికి ధైర్యంలేక అయూబ్‌ఖాన్ పార్టీవారు అమెను రాజకీయాలలోకి తీసుకువచ్చినందుకు ప్రతిపక్షాలను మొదట తప్పు పట్టారు. అది ప్రయోజనకారి కాలేదు ఒక ఆడుని రాజ్యాధినేత కావడం ఇస్లాంమత విరుద్ధమని మతపిచ్చి రెచ్చగొట్టడానికి పూనుకున్నారు ఇన్నారు.

కాని అదికూడా పలించదనే భయంతో అల్లర్లకూ, నిర్బంధ తర్యలకూ దిగుతున్నారు.

పాక్ హైకమిషనర్ కార్యాలయం ఎదుట విద్యార్థుల ప్రదర్శన

లండన్, అక్టోబరు 6

గ్రేట్ బ్రిటన్‌లోని పాకిస్తాన్ విద్యార్థి ఫెడరేషన్‌కు చెందిన 4 వేల మంది వి

"విశాలాంధ్ర" ప్రత్యేకానుబంధం

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ 15 వ జన్మదినం



వాల్టర్ ఉల్బ్రిక్ట్
తూర్పుజర్మనీ నిర్మాత

సమభావం, సౌహార్దం, సౌభాగ్యం పునాదులై ప్రవర్ధిల్లే సోషలిస్టురాజ్యం

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రత్యేకించి ఈ మధ్య కాలంలో ద్విగుణీకృత మౌతున్న జన వాక్యాన్ని ప్రాతిపదికగా తీసుకోవచ్చు

అమెరికా వార్తా పత్రిక క్రిస్టియన్ సైన్స్ మానిటర్ ఈ క్రింది విధంగా రాసింది.

"1955-62 మధ్యకాలంలో తూర్పు జర్మనీ 440 పూర్తి ఫ్యాక్టరీలను, విద్యుద్శక్తికేంద్రాలను సిమెంటు యంత్రాలను, తాళి, పంచదార మిల్లులను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. అలాటి వాటినికాక పారిశ్రామిక కర్మాగారాన్ని ఎగుమతి చేసింది"

పారిస్‌నుండి వెలువడే ఫ్రెంచి వార్తా పత్రిక లెమాండ్‌లో రులాండ్ దెల్కర్ జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌నుగురించి ఇలా రాశాడు. "యూరప్‌లో యే దేశానికి తన భవిష్యత్తును గురించి ఇంత నిర్భయంగాలేదు.

దీనిని పరిగణనలోకి తీసుకునేటప్పుడు జర్మనీలోని భూభాగంలో ప్రారంభ పరిస్థితిని గురించి ఎన్నడూ విస్మరించరాదు.

1945 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ప్రత్యేకించి తూర్పు జర్మనీలో జరిగిన విధ్వంసం చెప్పనలవిగాదు ఈ భీషణ యుద్ధ కాండ ఆరంభమైన అంతమైన మొదటి పది సంవత్సరాలలోనే ఈ యుద్ధ ఫలితాలను అధిగమించడానికి ప్రధానంగా ఆర్థికబలాన్ని వినియోగించవలసి వచ్చింది.

హిట్లరు పాగించిన యుద్ధం ఫలితంగా ఇతర దేశాలు నష్టపడిన దానికి ప్రతిగా తూర్పు జర్మనీ మాత్రమే నష్ట పరిహారం చెల్లిందనే విషయంలో రహస్యమేమీలేదు

జర్మనీ విభజన మూలంగా తూర్పుజర్మనీ నూతన నష్టాలను ఎదుర్కొంది ప్రస్తుతజర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్ భూభాగంలో ఒక్క ఇంజనీరింగ్ పరిశ్రమ మాత్రమే ఉన్న విషయము యథార్థం అయితే అదికూడా లోహ పరిశోధన ప్రాతిపదికపై లేదు

యుద్ధానికి ముందు తూర్పు జర్మనీలో శేవలం 6 శాతం ముడి ఇనుము, 2 శాతం వాక్షనిబొగ్గు ఒక్క శాతము

సర్వతోముఖ ఆర్థికవికాసంతో సర్వజనులకు సౌఖ్యప్రదజీవనం

జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్ పారిశ్రామికోత్పత్తి నేడు ప్రపంచంలో పదవస్థానాన్ని అలంకరిస్తున్నది. జర్మనీ గడ్డమీద అవిర్భవించిన ప్రథమ కార్మిక కర్షక రాజ్యం, ఆలోచనగల ప్రతిఒక్క రాజకీయవేత్తగానీ, ఆర్థికవేత్తగానీ ఉపేక్షించలేని ప్రధానమైన పారిశ్రామికశక్తి ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో విపరీత విధ్వంసానికి గురైన ఈ దేశం చిరకాలంలోనే ప్రధానమైన పారిశ్రామిక శక్తిగా రూపొందడమేగాక నేడు ప్రపంచంలోని నూరింటికిపైగా దేశాలతో వర్తకం సాగిస్తున్నది.

తూర్పు జర్మనీ ప్రధాని
విల్లీ స్టోఫ్

తేబడుతున్నాయి. దీనిపై విస్తారమ కృషి కొనసాగుతూ వుంది.

ప్రథమ జర్మన్ కార్మిక, కర్షక రాజ్యం యొక్క భవిష్యత్ నిర్మాణ కార్యక్రమాభివృద్ధి పూర్తిగా దేశంలోని కార్మికలోకంపై ఆధారపడి వుంది జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్ భవిష్యత్తువట్ల మహత్తర విశ్వాసంతో పురోగమిస్తూ వుంది.

1945లో పానిజం ఓడిపోయిన తర్వాతనే, అప్పుడు సోవియట్ అధీనంలోఉన్న తూర్పు జర్మనీలో నూతన స్వతంత్రజీవితం ప్రారంభమైంది. ప్రజాతంత్ర భూసంస్కరణలు అమలు పరచ బడ్డాయి. జంకర్ల భూములను ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. ఆ భూమిని భూమిలేని రైతులకు, బిడి రైతులకు పంచిపెట్టాడు. దున్నేవానికే భూమి లభించింది.

పానిస్టు వ్యతిరేకశక్తులు, ప్రజాతంత్ర శక్తులూకలిసి చేసిన న్యాయమైన ఈ రాజకీయ, ఆర్థిక చర్యలవల్ల తూర్పు జర్మనీ వ్యవసాయాభివృద్ధిలో నూతనాధ్యాయం ప్రారంభమైంది.

కమ్యూనిజం

జర్మన్‌మహాకవి: బెర్టోల్ బ్రెస్ట్

అది సబబైనది సాధారణమైనది
ప్రతివారికి అవగాహన మగునది

పర పీడన చేయనివాడా!
నీకైతే తెలియును బాగా
చేకూర్చును నీ కది మేలే
ఆ వివరము నెరుగుము నేడే

మూర్ఖు డది మూర్ఖమంటాడు
నీచుడది నీచ మంటాడు
నైచ్యానికి, మూర్ఖత్వానికి
విరుగుడే అది నీకానికి.

దోపిడి దారులకది నేరం
మనకు తెలుసు దాని సారం
అరానికే అది ఒక అంతం
నేందుకనే వారికా పంతం

కానే కాదది అవివేకం
తీసుకురాదది అరాజకం
పలుకును వాటికి స్వస్తి వాచకం
నిలుపును ఇల శాంతి సౌభాగ్యం.

అవధానికి అది సదిలూ సాధారణమే
కానైతే కష్టం దానిని సాధించడమే.

— అనువాదం: 'సారథి'

దశాబ్దంలో వృద్ధిచెందిన భారత-జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ స్నేహ సంబంధాలు

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) అవతరించిన తదాది 15 సంవత్సరాల కాలంలో, ఆగ్నేయాసియాలో అవతరించిన చిన్న దేశాలతో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సంబంధాలు మరింత సన్నిహిత మవుతున్నాయి స్నేహ వాతావరణం మరింత పెరుగుతున్నది. శాంతి శాంతియుత, సహజీవనం అనేవిధానం విషయంలో ఉభయుల అభిప్రాయాలు ఏకం కావటం, వలస విధానం, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా నిరంతరం ఉభయ దేశాలు పోరాడటం దీనికి ప్రధాన కారణం.

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ (జి డి ఆర్) భారత దేశాల మధ్య స్నేహ సంబంధాలుకూడా యివే సూత్రాలపై ఆధారపడి వున్నాయి. 1954 నుండి భారతదేశంలో అధికారిక సంబంధాలు కలిగివున్న జి. డి ఆర్ పై కారణాలవల్ల గోవా, దయ్యూ, డామన్ విముక్తికి భారత ప్రజలు సాగించిన న్యాయమైన పోరాటాన్ని ప్రోత్సహించింది. బలపరచింది.

ప్రస్తుతం న్యూఢిల్లీలో జి. డి. ఆర్. వాణిజ్య వ్యవహారాల కార్యాలయం వుంది బొంబాయి కలకత్తా, మద్రాసులలో బ్రాంచి కార్యాలయా లున్నాయి. అనేక ప్రభుత్వ ప్రతినిధివర్గాలు భారత దేశం సందర్శించాయి, మాజీ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ రాధాకృష్ణన్ తదితర ముఖ్యులీ, ఇంకా అనేక మంది ప్రభుత్వ ప్రతినిధులీ, ఆ ప్రతినిధివర్గాలుకలుసుకున్నాయి ఇటీవలే అంటే, 1964 ఫిబ్రవరిలో ఒక ప్రముఖ జి. డి ఆర్ నాయకుడు భారతదేశంలో పర్యటించి వెళ్ళారు. మంత్రిమండలి డిప్యూటీ చైర్మన్ బ్రూనో లూయిస్‌దానెర్ నాయకత్వాన ఒక ప్రభుత్వ ప్రతినిధివర్గం న్యూఢిల్లీ సందర్శించింది. ఆనాటి ప్రధాన మంత్రి స్వర్గీయ నెహ్రూను ఆ ప్రతినిధివర్గం కలుసుకున్నది.

ఉభయదేశాల ప్రముఖ పార్లమెంటేరియన్ల మధ్య సైతం దగ్గర సంబంధా లున్నాయి 1959 సంవత్సరంలో జి. డి ఆర్ పీపుల్స్ చాంబర్ (పార్లమెంటు) అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ జొహాన్నెస్ కక్‌మన్ నాయకత్వాన ఒక పార్లమెంటరీ ప్రతినిధివర్గం భారతదేశంలో పర్యటించింది. తదనంతరం అనేకమంది భారత పార్లమెంటు సభ్యులు జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సందర్శించారు వారిలో ఢిల్లీ మాజీ మేయరు శ్రీ జ్ఞానచంద్ ఒకరు

1954 అక్టోబరు 16వ తేదీన జి. డి. ఆర్ భారత దేశాల మధ్య మొట్టమొదటి వాణిజ్య ఒడంబడిక కుదిరిన తదుపరి మరికొన్ని ఒప్పందాలు కుదిరాయి 1954 లో కుదిరిన ఈ వాణిజ్య ఒప్పందం, అలాగే మిగతా ఒడంబడికలు సమానత్వం, పరస్పర లాభం అనే సూత్రం ఆధారంగా కుదిరాయి. 1956 అక్టోబరు 8 వ తేదీన ఉభయదేశాల మధ్య మరో ఒడంబడిక కుదిరింది

జర్మనీ ముడి భారతదేశం కొనుగోలుచేసే తరుకుల ధర ఈ ఒప్పందంక్రింద రూపాయలలో వుంటుంది, అంతేగాక జర్మనీకి భారత దేశంనుండి రావలసిన రూపాయల క్రింద భారత దేశంలోని వస్తువులనే కొనుగోలు చేస్తుంది. జర్మనీ వస్తువులకు రావలసిన డబ్బును భారతదేశంనుంచి రొఖ్ఖంగా తీసుకోవటం ఉండదు. సరకుల రూపంలో దానిని భారతదేశం తీర్చుకోవచ్చు.

అంతకు ముందున్న ఒప్పందాల గడువును పొడిగిస్తూ ఉభయ దేశాలమధ్య 1957 జూలై 18, వ మరో ఒప్పందం కుదిరింది. సమానంగా ఉభయులకుమధ్య వస్తుమార్పిడి ప్రాతిపదికపై 1958 నవంబరు 3 న మరో ఒప్పందం కుదిరింది. ఇతర ఒడంబడికలను గురించి ఇక్కడ వివరించనక్కరలేదు అయితే ఒక విషయం చెప్పటం అవసరం. గత పది సంవత్సరాలుగా జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ - భారత దేశాల మధ్య వాణిజ్యం పదిరెట్లు పెరిగింది. 1963 నవంబరులో న్యూఢిల్లీలో కుదిరిన "షిప్పింగ్" ఒప్పదం ఉభయ దేశాల మధ్య వాణిజ్యానికి దోహదం చేసింది.

ఉభయ దేశాల మధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాలు ఏర్పడి వాటినుండి జి. డి. ఆర్ భారతదేశానికి రు 30 కోట్లు విలువగల ఇంజనీరింగ్ పరిశ్రమకు చెందిన యంత్ర పరికరాలు, యితర వస్తువుల్ని అమ్మింది. గత ఐదు సంవత్సరాలలో రు. 10 కోట్ల విలువగల ఎరువులు, ముడి ఫిల్ము, రసాయనాలు ఎగుమతి చేసింది రు. 5 కోట్ల విలువగల అచ్చు యంత్రాలను పంపింది. ఇవిగాక ఆక్సిజన్, ఎనిలిన్, అయిల్‌ఎక్స్‌ట్రక్షన్ ఉత్పత్తికి పనికివచ్చే పరిశ్రమలు కాస్టిక్ సోడా కాల్షియమ్ కార్బోనైట్, కృత్రిమనూలు, తొళియంత్రాలు, పెద్ద రోటరీ అచ్చుయంత్రాలు, అద్దాల ఉత్పత్తి పరిశ్రమలు, మేటింగ్స్, వెల్డింగ్ ఎలక్ట్రిక్స్ ఇతర వస్తువులను జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ భారత దేశానికి ఎగుమతి చేసింది జెనాలోని కార్ల్-జీస్ ఫ్యాక్టరీలో తయారయిన ఒక యంత్రాగారాన్ని కలకత్తాలో జి. డి. ఆర్ నిపుణులు నిర్మించారు.

భారతీయ ఎగుమతుల విస్తృతి కారణంగా, భారతదేశంనుండి ఎక్కువ సరకుల్ని కొనుగోలుచేయడానికి జి డి ఆర్ కుదిర్చింది గతవది సంవత్సరాలలో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ భారతదేశంనుండి టీ కాఫీ మొదలయిన వస్తువులను రు. 11 కోట్ల విలువగలవాటినికొన్నది. మైకా, ముడి యినుమువంటి వస్తువులను రు 8 కోట్ల విలువగలవాటిని కొన్నది. రు. 4 లక్షలు విలువగల చేతితో తయారైన వస్తువులను కొన్నది. గత 5 సంవత్సరాలుగా జి డి ఆర్. దిగుమతి చేసుకున్న వేరుశెనగ, యింకా ఇటువంటి ఉత్పత్తుల విలువ రూ 11 కోట్లు ఇవిగాక 41 లక్షల డదరపు మీటర్ల నూలు బట్టలు, 433 లక్షల మీటర్ల జూట్ సరకులు దిగుమతి చేసుకున్నది.

తన ఎగుమతులను పెంచు కొనటానికి భారతదేశం తీసుకున్న చర్యలవల్ల జి డి. ఆర్

(మిగతా 4 వ పేజీలో)

"అన్ ది సన్నీ సైడ్" చిత్రంలో కొన్ని సన్నివేశాలు

సూరింటికి పైగా దేశాలతో వర్తకం

తూర్పుజర్మనీ నేడు సూరింటికి పైగా దేశాలతో వర్తకం సాగిస్తున్నది. త్వరలోనే తూర్పు జర్మనీ పారిశ్రామిక ఉత్పత్తిలో తనకున్న పదవస్థానాన్ని అధిగమించి యింకా ముందుకు పోతుందనేది నిస్సందేహం.

పారిశ్రామిక, వ్యవసాయవిప్లవాలు మహోధృతంగా పురోగమిస్తున్నాయి. పారిశ్రామిక రంగంలో పూర్తిగా నూతన కాలం నెలకొన్నాయి ఉదాహరణకు ఎలక్ట్రానిక్స్, క్రమబద్ధమైన సాంకేతిక పురోగతి ఈనాడు తూర్పుజర్మనీలో పూర్తిపరిశ్రమకు కావలసిన కర్మాగారాలను మొత్తంగానే నిర్మించడానికి ఉపకరించింది.

ప్రత్యేకించి పూర్తి కర్మాగారాలు మెకానికల్ ఇంజనీరింగ్ ఉత్పత్తులు భవిష్యత్తులో ఇతోధికంగా ఎగుమతి చేయబడతాయి.

తూర్పు జర్మనీ తొళి యంత్ర పరికరాల పరిశ్రమ ప్రపంచం మొత్తంలోనే మన్నికలను పొందింది. దేశంలో కొత్తగా నిర్మించే నేత మిల్లులలో ఈ ఆధునిక యంత్ర సామాగ్రి అమరుస్తున్నారు కృత్రిమ నూలు ఉత్పత్తి పరిశ్రమలు విస్తృత పంథాలో నెలకొల్ప బడుతున్నాయి, ఇక త్వరలోనే ఉత్పత్తి ప్రారంభిస్తాయి.

తూర్పు జర్మనీలో ఉన్న ఒక కోటి 70 లక్షలమంది జనాభా అవసరాలను మించిపోయి ఈ ఉత్పత్తులుఉన్నాయి. వినిమయ వరుకలు, సాంకేతిక పరికరాల ఎగుమతిలో ఈ దేశం ప్రధానమైన పాత్రవహిస్తూవుంది.

ఇక 15 సంవత్సరాల అనంతరం ఈ దేశఆర్థికాభివృద్ధిని గమనించిన ప్రతివాడు నేడు సాధిస్తున్న ఫలితాలు చాలా స్వల్పమని గమనింత గలడు.

అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఫలితాలు తూర్పు జర్మనీలో అందుబాటులోకి

New Fertilizer

from

THE GERMAN DEMOCRATIC REPUBLIC

REFORM - Kali

Guaranteed contents 26—30% K_2O
At least 26% $MgSO_4$
About 8% $CaSO_4$
Maximum 12·5% CI

Average Analysis:

KCl	...	21·2%
K_2SO_4	..	25·4%
$MgSO_4$	...	32·[illegible]%
$CaSO_4$	..	8·0%
$MgCl_2$	..	0·2%
NaCl	...	2·1%
Unsolvble	..	0·4%
H_2O (water of crystallization)		9·5%
H_2O (adhering humidity)		0·8%

Due to its low chlorine contents, REFORM potash is particularly suitable as a special fertilizer for all crops sensitive to chlorine. Its application can be recommended for table and fodder potatoes, hop, vine, vegetable, berries, tropical crops and flowers REFORM potash improves the quality of the fruit and prevents potash and magnesium deficiencies.

In case of any question concerning export, please, address yourselves to:

BERGBAU-HANDEL
Gesellschaft fur Ausfuhr und Einfuhr von Bergbauerzeugnissen m b H.
Berlin W 8, Otto-Nuschke-Strabe 55

Telephone: 200171
Telex: 011371 or 011456 (Bergbau Impex)
Telegrams Bergbauhandel Berlin
Code: Unicode

OR

Trade Representation of
THE GERMAN DEMOCRATIC REPUBLIC IN INDIA
12/39, Kautilya Marg, New Delhi

తూర్పు జర్మనీలో ఆరోగ్యసౌకర్యాలు

తూర్పు జర్మనీ ఆరోగ్య శాఖకు ప్రత్యేక మంత్రిత్వం ఉండటం అసలు జర్మన్ చరిత్రలోనే అపూర్వమైన విషయం. తూర్పు జర్మనీ ఏర్పడి నప్పటినుండి ప్రజారోగ్యానికి చాలా హెచ్చు మొత్తాలు కేటాయించడం జరుగుతూంది. 1951 లో 537 కోట్ల మార్కులు (జర్మన్ నాణెం) అర్చు చేస్తే, 1963 లో 1487 కోట్ల మార్కులు అర్చు చేశారు. ఈ డబ్బుతో కొత్త కొత్త అస్పత్రులు పాలిక్లినిక్ ఇతర ఆరోగ్య కేంద్రాలు నిర్మింత మవుతున్నాయి.

పాలిక్లినిక్‌లు 1950 లో 184 ఉంటే, 1963 కు 409 కి పెరిగాయి. అస్పత్రులు 1950 లో 575 ఉంటే, 325 కి పెరిగాయి. పల్లెటూళ్ళలో 136 మంది కి పెరిగాయి. ఎక్కువమంది డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్యసేవకుల తర్ఫీదు నిమిత్తం ఎక్కువ డబ్బు వ్యయం చేస్తున్నారు. 1939 లో 10885 మంది డాక్టర్లుంటే, 1963 లో 16,583 మందికి హెచ్చారు. 1939 లో ప్రతి 10 వేలమంది, 6.4 మంది డాక్టర్లుంటే 1963 నాటికి 9.7 మందికి హెచ్చారు. 1939లో ప్రతి డాక్టరు 1553 మందికి వైద్యం చూడవలసి ఉంటే 1963 నాటికి తగ్గింపు 1036కు తగ్గింది. అంటే డాక్టర్లు ఎక్కువ శ్రద్ధ చూపడానికి వీలవుతూందన్నమాట.

పక్షపాతం, క్షయ, పట్టకుదుపు మున్నగు దారుణమైన వ్యాధులనుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటూంది. 40 సంవత్సరాల ఆయువు గల్గిన వారి కందరికి పక్షవాతం రాకుండా ఇంజక్షనులు ఇవ్వబడినాయి అప్పటినుండి ఈ వ్యాధివలన మరణాలు లేవు.

వ్యవస్థంగా ప్రతివారు ఎక్స్‌రే తీయించుకోవాలని ఇనివరకు ఉండేది. ఇప్పుడు విస్తృతంగా తీయించుకోవాలి. ప్రతిఐదునెలలకు ఒక పాలిక్స్‌రేతీయించుకోవడంవలన క్షయవ్యాధిని ఆరంభంలోనే నిర్మూలించడానికి వీలౌతుంది. అదేవిధంగా పుట్టకుదుపు (క్యాన్సరు) ప్రారంభిక దశలోనే కనుగొని దాని నిరోధించడానికి వీలౌతోంది అదే విధంగా ఇప్పుడు అతిమూత్ర వ్యాధిని (డయాబిటీస్) కనుక్కోవడానికి కూడా ఆరోగ్యశాఖవారు పెద్ద ప్రాధాన్యమిస్తూ లేవదీసారు. ఆరోగ్యాన్ని పెంపొందే దర్యల వలన తూర్పు జర్మనీలో ఇప్పుడు పక్షవాతం పూర్తిగా తగ్గిపోయింది.

1950 లో క్షయ వ్యాధి కొత్తగా 82,760 మందికి సోకగా 1962 లో 20,566 మందికి మాత్రమే సోకింది.

మాతా శిశు సంరక్షణకు జర్మనీలో ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నారు. గర్భిణీ స్త్రీలు ఎప్పటి కప్పుడు పరీక్ష చేయించుకోవడానికి దేశమంతటా కేంద్రాలు నెలకొల్పబడినవి. తూర్పు జర్మనీలో పసికందుల మరణాలు 1963 లో మూడులక్షల అయిదువేల డెబ్బై రెండు మందిని (305,072) డాక్టర్లు నర్సులు పరీక్ష చేశారు. వారికి కావలసిన ప్రత్యేక ఆహారం కూడా తగ్గించబడ్డాయి. నొప్పులు లేకుండా ప్రసవించే మార్గాలను, పిల్లలను పెంచే పద్ధతులను కూడా ఇందులో చెబుతారు. పుట్టిన ప్రతి మొదటి బిడ్డకు 600 మార్కులు చొప్పున, రెండవబిడ్డకు 800 మార్కులు చొప్పున, మూడవ బిడ్డకు 700 మార్కులు చొప్పున, నాలవ బిడ్డకు 900 మార్కులు. తరువాత పుట్టిన ప్రతి బిడ్డకు 1000 మార్కులు చొప్పున ఇస్తారు. పిల్లలపిమిత్తం 1952లో రెండుకోట్ల పన్నెండు లక్షల మార్కులు అర్చు పెడితే, 1960 నాటికి 16 కోట్ల 39 లక్షలు అర్చు పెట్టారు.

తూర్పు జర్మనీలో పుట్టే బిడ్డలలో నూటికి 90 మంది అస్పత్రులోనే పుడతారు. పాలింత మరణాలు 1957 లో ప్రతి సదివేల మందికి 12 వుంటే, 1963 నాటికి 3.2 మాత్రమే వున్నాయి. ప్రసవంలో అతి తక్కువ పాలింత శిశుమరణాలున్న దేశాలలో తూర్పుజర్మనీ ఒకటి.

ఈ వైద్య సహాయం పొందడానికిగాను తన జీతాలలో నూటికి 10 వంతులు సాంఘికభీమానిధికివ్వాలి. ఇందువలనకుటుంబ పక్కుబడుతూ వైద్య సహాయం పొందవచ్చు.

ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు పూర్తి జీతంతో 14 వారాలు ప్రసూతి శెలవులు పొందవచ్చు (3 నెలల 2 వారాలు) ప్రసవించిన అనంతరం తిరిగి అదే పుద్యోగంలో పనిచేసే గ్యారంటీ వుంటుంది.

విద్యార్థులు, పింఛన్‌దారులు సాంఘిక భీమా డబ్బుకు చెల్లింపకపోయినా వారికి పూర్తి వైద్యం చేస్తారు.

తూర్పు జర్మనీలో వ్యవసాయ సహకార సంఘాలు మూడు రకాలుగా ఉన్నాయి

1. సహకార సంఘంలో తమ భూమిని మాత్రమే ఉమ్మడి వ్యవసాయానికి కల్పడం

2. తమ భూమినీ, ట్రాక్టర్లనూ, వ్యవసాయ యంత్రాలనూ కలిపి వ్యవసాయం చేయడం.

3. తమ భూమినంతా (పట్టిక బయట) అభివృద్ధితో సహా) కల్పడమేగాక, కొంతభాగం పశువులను, వ్యవసాయ యంత్రాలను కలిపి వ్యవసాయం చేయడం.

సహకార సంఘంలోకి కల్పిన భూమిపై రైతులకే హక్కు ఉంటుంది అంతేగాక సహకార సంఘసభ్యుడు $1\frac{1}{2}$ ఎకరాల భూమిని స్వంత అవసరాలకి నేరే ఉంచుకోవచ్చు.

మొత్తం 5,458,143 హెక్టార్లు భూమిని 9,36,484 మంది సహకార సభ్యులు సహకార సంఘాలలో ఉందారు. మొత్తం సహకార సంఘాలు 18,814.

భారీ విద్యుత్ కర్మాగారం

ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో పదవస్థానం

వంద దేశాలతో వాణిజ్యం; జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రగతి

ప్రపంచ పారిశ్రామికోత్పత్తిలో యీనాడు 10వ స్థానం తూర్పు జర్మనీది జర్మనీ భూభాగంపై అవతరించిన యీ రైతు కార్మికరాజ్యం గత 15 సంవత్సరాలలో సాధించిన యీ గొప్ప పారిశ్రామికాభివృద్ధి యావత్తు ప్రపంచదృష్టిని ఆకర్షిస్తూ వుంది. స్వీయార్థికాభివృద్ధితో బాటు యీ చిన్న సోషలిస్టు రాజ్య వర్ధమాన ప్రపంచదేశాల అభివృద్ధికి అపారంగా తోడ్పడుతూ వుంది

ఈ వాస్తవస్థితిని కడుగట్టిన అభివృద్ధి నిరోధక వర్గాలు సైతం గమనించక తీరడం లేదు.

1955 - 1962 సంవత్సరాల మధ్య తూర్పు జర్మనీ 440 పూర్తి కర్మాగారాలనూ, విద్యుత్ యంత్రాలనూ, సిమెంటు, తూళ, దక్కెర మిల్లులనూ విదేశాలకు ఎగుమతి చేసింది. అంటే వారానికి ఒక పూర్తి ఫ్యాక్టరీని ఎగుమతి చేయగల్గుతూ వుంది అంటూ క్రిస్టియన్ సైన్సు మానిటర్ అనే అమెరికా పత్రిక యీ మధ్యనే రాసింది ఈ పత్రిక తూర్పుజర్మనీపట్లగాని, సోషలిజం పట్ల గాని పక్షపాతం వహించగలదని అనుకోవడానికి యేకోనా ఆస్కారం లేదు

"తన శక్తివ్యయంపట్ల తూర్పు జర్మనీకున్న ఆత్మవిశ్వాసం ఈనాడు మరో పక్షమ యూరోపియన్ రాజ్యానికి దేనికీ లేదు" అంటూ విమోండ అనే ఫ్రెంచి పత్రికలో ఒక వ్యాఖ్యాత రాశాడు.

యుద్ధం నష్టాలు

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో యీ జర్మన్ భూభాగం యెదుట తీవ్ర వినాశనానికి గురైందో గుర్తుంచుకుంటే తప్ప యీ రంగంలో సాధించిన అభివృద్ధి మహత్యం తోడపడదు.

1945 వరకు కొనసాగిన ఆ యుద్ధంలో తూర్పు జర్మనీ పశ్చిమ జర్మనీ కంటే ఎన్నో రెట్లు అధికంగా నష్టపడింది పాసిజంతుంది నిమ్నక్తిపొందిన అనంతరం తొలి పదిసంవత్సరాలకాలం. యీ యుద్ధ వినాశనాన్ని తూర్పు కోలుకోవడానికి పట్టింది. హిట్లర్‌ముఠా జరిపిన దురాగతాలకు, జుతరరాజ్యాలకు జుంతపరుగు నష్టపరిహారం చెల్లించినది కూడా తూర్పు జర్మనీయే.

దేశ విభజన, మరిన్ని అడనపు యిబ్బందులకు కారణ భూతమైంది, తూర్పు జర్మనీలో యిండస్ట్రియల్ పరిశ్రమ వున్నమాట నిజమే. అయితే అదుపని అవసరమైన లోహాలు, ముడిసరుకులు మాత్రం యీ ప్రాంతంలో కొరవడినవి. యుద్ధానికిముందు 6 శాతం మాది యినుము, 3 శాతం గట్టిబొగ్గు, ఒక శాతం దుక్కు యినుము, 7 శాతం ఉక్కు మాత్రమే యీ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యేవి. అనాటికి పశ్చిమ జర్మనీలో 120 శాతం వైగా అత్యావసరిక ఖనిజాలు వున్నవి. తూర్పు జర్మనీ ప్రాంతంలో వాటి సంఖ్య 5 మాత్రం. అవైనా దాలా పూతన కాలపువి. గట్టి బొగ్గు, ఇనుము, ఉక్కు, ప్రధానంగా పుత్పత్తి అయ్యే తూర్ పారిశ్రామిక జిల్లా పశ్చిమ జర్మనీలోనే వుంది.

సంపత్సరానికి 90 రోజులు

1936 నాటి జర్మనీతో పోల్చితే యీనాటి తూర్పు జర్మనీ రాజ్యం విస్తీర్ణం మూడోవంతు మాత్రమే. అయినా 1963 నాటికే తూర్పు జర్మనీ 1936నాటి జర్మనీపారిశ్రామిక ఉత్పత్తి స్థాయిని అందుకో గలింది. 1970 నాటికి 1963 స్థాయిపై మరో 80 శాతం అభివృద్ధి సాధించాలనే లక్ష్యాన్ని తూర్పు జర్మనీ నిర్ణయించింది. అంటే 1949 లో స్థాపించబడిన యీ సోషలిస్టురాజ్యం 20 సంవత్సరాలలో తన పారిశ్రామికాభివృద్ధిని పదిరెట్లు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నది 1950కి పూర్వం ఒక పూర్తి సంవత్సరంలోగాని సాధింపలేనంత ఉత్పత్తిని ఈనాడు కేవలం 90 రోజుల్లోనే కార్మికవర్గం పూర్తిచేస్తున్నది. దీనినిబట్టే సంవత్సరానికి 90 రోజులనే ఒక పరికొత్త పామెత తూర్పుజర్మనీలో నానుక లోకి వచ్చింది.

లిగ్నైట్ ముడిసరుకు లభ్యమౌతుండడాన్ని బట్టే ఈ ప్రాంతంలో యింతసత్వర పారిశ్రామికాభివృద్ధి సాధ్యపడుతూవుంది. తూర్పుజర్మనీ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రాంతంలో సాలీనా 20 కోట్ల టన్నుల లిగ్నైట్ పుత్పత్తి చేయబడుతూవుంది. ఇది యీ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి ఆధారంగా తోడ్పడుతూ వుంది.

ఇందుకు తోడుగా తూర్పు జర్మనీ తన ముదిసరుకు వనరులను అభివృద్ధి పరచుకుంటూ వుంది.

తోటి సోషలిస్టు రాజ్యాల సాయం

సోవియట్ యూనియన్‌లో ఓల్గా తీరంలో నూనెలావుంటుంది ఫ్రెండ్‌షిప్ పైప్ లైన్ ద్వారా పెట్రోలియం సరఫరా అవుతున్నది. దీని ఆధారంగా పెట్రోలియం రసాయనాగం పరిశ్రమ త్వరగా అభివృద్ధి చెందుతూవుంది.

వందదేశాలతో వర్తక వాణిజ్యం

తూర్పు జర్మనీ పరికొత్తగా అనేక పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించింది. విదేశాలకు పారిశ్రామిక ఎగుమతులలో గణ్యత సాధించింది. వందదేశాలకు పైగా పెద్దపెద్ద పరిశ్రమలే యావత్తు ఎగుమతి చేయబడుతున్నవి.

దీనికోసం దేశంలో అతి ఆధునికమైన విధిమయ వస్తువుల పరిశ్రమలుకూడా అభివృద్ధి పర్చబడుతున్నవి. కృత్రిమ తోళ్ళ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతున్నది. ఒకకోటి 70 లక్షల జనాభా అవసరాలకు మించే యీ పరిశ్రమలు వివిధ విధిమయ వస్తువులను ఉత్పత్తి చేస్తున్నవి

జర్మనీ నరిగడ్డపై అవిచ్ఛిన్నరణ చెందిన ఈ రైతు కార్మిక రాజ్యం అన్ని రంగాలలోనూ దినదినాభివృద్ధి చెందుతూ అప్రతిహతంగా పురోగమిస్తూవుంది.

బహుముఖంగా విస్తరిస్తున్న ఇండో-తూర్పుజర్మన్ సంబంధాలు

(3వ పేజీతరువాయి)

పూర్తి సామర్థ్యాన్ని, అవగాహనను ప్రదర్శించింది. అందువల్ల భారతీయ వస్తువుల దిగుమతులను పెంచుకోవడానికి గల మార్గాలను కనుగొనడానికి ప్రయత్నించింది ఉదాహరణకు 1962-63 సంవత్సరంలో మొట్టమొదటి సారిగా, రు. 2 కోట్ల విలువగల సిగరెట్లను పనికివచ్చే బొగ్గును భారతదేశం నుండి కొనటం సాధ్యమయ్యింది. భారతీయ ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులను అభివృద్ధి చేసుకోవటంలో సహాయపడేందుకు రూ 20 లక్షల విలువగల స్టోరేజ్ బ్యాటరీలు దిగుమతి చేసుకోవడానికి వీలుగా బెర్లిన్‌లో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

భారత దేశంలో జి డి ఆర్. ఫ్యాక్టరీల తరపున సర్వీస్ కేంద్రాలు నెలకొల్పటం, అనేక సాంకేతిక పద్ధతులను వాడటం భారతదేశానికి ఉత్పత్తి లైసెన్సులు గ్రాంటుచేయటం, అలాగే ఉభయుల మధ్య సహకారం దృష్టితో పని అనే ఒప్పందాలు, ఇదుపక్షాలకు లాభకరం.

భారతీయ జీవితాన్ని, సంస్కృతిని గురించి జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లోని ప్రజలు కూడా తెలుసుకో గోరుతున్నారు. జి. డి. ఆర్. నుండి అనేకమంది కళాకారులు, శాస్త్రవేత్తలు, భారతదేశంలో పర్యటించారు మహాసభలలోనూ, ఎగ్జిబిషన్లలోనూ పాల్గొన్నారు ఉపన్యాసాలు యిచ్చారు. ఒక ప్రముఖనర్తన భారతదేశంలోని అనేక వైద్యశాలల్లో క్లిష్ట మయిన శస్త్రచికిత్సలు చేశారు. ఉభయ దేశాల రెడ్‌క్రాస్ సొసైటీల మధ్య మంచి సహకారం వుంది భారత ధేశపు సర్జన్ జనరల్ అసోసియేషన్, ప్రముఖ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ కిర్చ్ మరి తన అసోసియేషన్ గౌరవ సభ్యుడుగా తీసుకొన్నవి. జి. డి ఆర్ డిప్యూటీ ప్రధాన మంత్రి ఆరోగ్యశాఖమంత్రి అయిన మాక్స్‌సిఫెన్ జి. డి. ఆర్ లోని జర్మన్-అగ్నేయాసియా సొసైటీకి అధ్యక్షులు. ఈ సొసైటీ మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమయింది. జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ - భారత దేశాల మధ్య స్నేహాన్ని దృఢతరం చేయటం ఈ సంస్థ లక్ష్యాలలో ఒక అంశం.

బెర్లిన్ సాంస్కృతిక బృందాలు, భారతీయ బృందాలు స్నేహ నాటకాల విషయాలలో తమ తమ అనుభవాలను, అభిప్రాయాలను తెలుసుకు టున్నారు. ప్రొఫెసర్ హుమీర్ తాన్‌వీర్, బొంబాయికి చెందిన డాక్టర్ మాయారావు రీటాదేవిగార్లు జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో 1963 లో పర్యటించారు వీరి ప్రదర్శనలు అలాగే, భారతీయ బాలే బ్రూపు వకిఫ్‌నాట్య దానులు, జి. డి ఆర్. లో సుమారుగా యిచ్చారు. మద్రాసుకు చెందిన కుమారి కమల దళం ప్రదర్శనలు ఈ సంవత్సరం బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ యువజన ప్రదర్శనలో జి డి ఆర్, నాటకశాలల్లోకూడా నటించేసేన. కామంతల వంటి భారతీయ నాటకాలు ప్రదర్శింపబడుతున్నాయి. ఫిల్మ్ వార్తా చిత్రాలను జి. డి. ఆర్ భారత దేశంలో మార్చిడి చేసుకొంటున్నవి. జి డి ఆర్. రేడియో, టెలివిజియా రేడియో మ్యూజిక్ కార్యక్రమాలను పరస్పరం మార్చిడి చేసుకుంటున్నాయి.

బాలా సంవత్సరాలుగా జి. డి ఆర్. లో ప్రాక్టికల్ కోర్సులకు, పోస్టు గ్రాడ్యుయేట్ పదువులకు, భారత విద్యలకు ఉచిత సౌకర్యాలు కల్పించబడినాయి.

ఇప్పటికి 50 మంది భారతీయ విద్యార్థులు ఒక్క డ్రెస్డెన్ విశ్వవిద్యాలయంలోనే ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ డిగ్రీలు సంపాదించారు. 1964 లో 15 మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు. 30 మంది ప్రాక్టికల్ ట్రెయినింగ్ విద్యార్థులు జి. డి. ఆర్. వెళుతున్నారు. జి. డి. ఆర్ లోని వివిధ విశ్వవిద్యాలయాలు, శిక్షణా కేంద్రాలలో 120 మంది భారతీయ విద్యార్థులున్నారు.

1963 లో ఎలుపును. జి. డి. ఆర్. శాస్త్రవేత్తలు, పండితులు, తమ తమ ప్రత్యేక రంగాలలో పరిశోధనలు జరపడానికి భారతదేశం వచ్చారు. అలాగే అనేకమంది భారతీయ విద్యార్థులు, డాక్టర్లు తమ చదువు జి డి ఆర్. లో సాగించడానికి, పరిశోధనా కృషిని జరపడానికి వీలవ్వుచు. పలువురు జి. డి ఆర్, శాస్త్రవేత్తలు పరిశీలకులు, భారతదేశంలో జరిగిన అనేక జాతీయ, అంతర్జాతీయ సహకార సభలలో పాల్గొన్న విషయం కూడా గణింపతగ్గది. ఈ సంవత్సరం ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ బాషా వేత్తల మహాసభలో జి. డి. ఆర్. నుండి 12 మంది పాల్గొన్నారు.

క్రీడా రంగంలోకూడా సహకారం పెంపొందుతున్నది. ఈ సంవత్సరం ఏ ఏల్‌లో జి.డి. ఆర్ జాతీయజట్టు భారతదేశంలోర్యూనీడు అడి. ఈదేశంలో మంచిఉత్సాహాన్ని కల్పించింది. పల్లెటూరి భారతీయ క్రీడాకారులు జి డి. ఆర్ లో పలుమారులు శిక్షణ పొందారు. జర్మన్ అకాడమీఆఫ్ ఫిజికల్ కల్చర్ అండ్ స్పోర్ట్స్ లీప్‌జిగ్‌లో దీక్షితులు పొందారు. టోకియో పోటీలలోను తత్ఫలితంగా భారత హాకీజట్టులో జి. డి. ఆర్. జట్టు ఆడితే, ఉభయ దేశాల మధ్య ఈ రంగంలోవున్న సంబంధాలు మరింత పెంపొందడానికి దోహదమవుతుందని అనిస్తున్నారు.

ఉభయదేశాల మధ్య శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం మార్చిడికి అనుగుణంగా 1964 ఫిబ్రవరిలో ఉభయ దేశాల మధ్య జరిగిన ఒప్పందం. జర్మన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్-ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సంస్థల మధ్య రెండుసంవత్సరాల వరకూ సహకారానికి వీలుగా 1964 మార్చి 13 న జరిగిన ఒడంబడికలలో జి. డి. ఆర్, భారత దేశాల మధ్య శాస్త్రీయ సాంకేతిక రంగాలలో సంబంధాలు, అభివృద్ధి పరచడానికి వీలుగా బెర్లిన్ 'ఇండో జర్మన్' సంస్థ అవ్వడం.

ఈ విధంగా ఉభయదేశాల ప్రజల మధ్య మైత్రిని పెంపొందించాలనేది ఆ సంస్థ ధ్యేయం ఇటీవల సంవత్సరాలలో బుద్ధుని, కాళిదాసు, టాగూర్‌ల గౌరవార్థం జి. డి. ఆర్.లో ఉత్సవాలు జరిగాయి. ప్రముఖులు ఉపన్యాసాలిచ్చారు. ఈ ఉత్సవాల నిర్వాహణను చేయటంలో 'ఇండో జర్మన్' సంస్థ చక్కటి ప్రత్యేకశ్రద్ధ ప్రదర్శించారు. స్వామి వివేకానంద స్మారకార్థం గత సంవత్సరం వారొక శాస్త్రీయ మహాసభను జరిపారు.

1963 డిశంబరులో, 1964 జనవరిలో భారతదేశంలో జరిగిన వివేకానందుని జయంత్యుత్సవాలలో ఈ సంస్థ తరపున ఒకప్రతినిధి పాల్గొన్నారు.

జర్మన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో భారతీయ విభాగం కూడా ఈ రంగంలో గణనీయమైన కృషిచేసింది. 1965 సంవత్సరంలో లాలాజపతిరాయ్‌శతజయంత్యుత్సవాలను జరపడానికి ఇది ప్రస్తుతం సన్నాహాలు చేస్తున్నది.

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ 75వ జన్మదినోత్సవ సందర్భంలో భారతదేశ విషయాలను తెలిపే ఒక పెద్ద ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం సన్నాహాలు జరుగుతున్నాయి. జి.డి.ఆర్.లో నెహ్రూకు అంటే ఎంతో గౌరవ మర్యాదలున్నాయి. బెర్లిన్‌లో ఏర్పాటయ్యే ఈ ప్రదర్శనలో ఫోటోగ్రాఫులు, భారతదేశగత, వర్తమాన చరిత్రలకుసంబంధించిన చిత్రాలు వుంటాయి భారత జాతీయ విముక్తి పోరాటానికి సంబంధించిన చిత్రాలు పేరే ఒక విభాగంలో ఏర్పాటుచేస్తారు. భారత జాతీయ విముక్తి ఉద్యమంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల పాత్రను వివరించే చిత్రాలు చిత్రాలు ఇందులో వుంటాయి. ఈ ప్రదర్శన నిమిత్తం 96 పెద్ద సైజుగల ఫోటోగ్రాఫులను భారత విదేశాంగ సాంస్కృతిక శాఖ జర్మన్ - అగ్నేయాసియా సొసైటీ అధ్యక్షులు, జి. డి ఆర్ డిప్యూటీప్రధానమంత్రి ఆరోగ్యశాఖమంత్రి అయిన హెర్‌మాన్ స్కీవెన్‌కు అందచేసింది.

ఆర్థిక- సాంస్కృతిక సహకారానికి ఉదాహరణగా పేర్కొన్న ఇది అద్వితీయం ఇక ముందు నాలా కొనసాగుతాయి జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ భారత రిపబ్లిక్, మధ్య సౌహార్ద్ర పూర్వక స్నేహసంబంధాలు కేవలం ఉదాహరణగా కాంతిమయ అవకాశాలు, ఉభయ దేశాల ప్రజలలో పరస్పర గౌరవం, గుర్తింపు ఎవరికి వారు వంతెనలు నిర్మిస్తున్నారు.

ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో పదవస్థానం

వంద దేశాలతో వాణిజ్యం; జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రగతి

ప్రపంచ పారిశ్రామికోత్పత్తిలో యీనాడు 10వ స్థానం తూర్పు జర్మనీది జర్మనీ భూభాగంపై అవతరించిన యీ రైతు కార్మికరాజ్యం గత 15 సంవత్సరాలలో సాధించిన యీ గొప్ప పారిశ్రామికాభివృద్ధి యావత్తు ప్రపంచదృష్టిని ఆకర్షిస్తూ వుంది. స్వీయార్థికాభివృద్ధితో బాటు యీ చిన్న సోషలిస్టు రాజ్య వర్ధమాన ప్రపంచదేశాల అభివృద్ధికి అపారంగా తోడ్పడుతూ వుంది

ఈ వాస్తవస్థితిని కడుగట్టిన అభివృద్ధి నిరోధక వర్గాలు సైతం గమనించక తీరడం లేదు.

1955 - 1962 సంవత్సరాల మధ్య తూర్పు జర్మనీ 440 పూర్తి కర్మాగారాలనూ, విద్యుత్ యంత్రాలనూ, సిమెంటు, తూళ, దక్కెర మిల్లులనూ విదేశాలకు ఎగుమతి చేసింది. అంటే వారానికి ఒక పూర్తి ఫ్యాక్టరీని ఎగుమతి చేయగల్గుతూ వుంది అంటూ క్రిస్టియన్ సైన్సు మానిటర్ అనే అమెరికా పత్రిక యీ మధ్యనే రాసింది ఈ పత్రిక తూర్పుజర్మనీపట్లగాని, సోషలిజం పట్ల గాని పక్షపాతం వహించగలదని అనుకోవడానికి యేకోనా ఆస్కారం లేదు

"తన శక్తివ్యయంపట్ల తూర్పు జర్మనీకున్న ఆత్మవిశ్వాసం ఈనాడు మరో పక్షమ యూరోపియన్ రాజ్యానికి దేనికీ లేదు" అంటూ విమోండ అనే ఫ్రెంచి పత్రికలో ఒక వ్యాఖ్యాత రాశాడు.

యుద్ధం నష్టాలు

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో యీ జర్మన్ భూభాగం యెదుట తీవ్ర వినాశనానికి గురైందో గుర్తుంచుకుంటే తప్ప యీ రంగంలో సాధించిన అభివృద్ధి మహత్యం తోడపడదు.

1945 వరకు కొనసాగిన ఆ యుద్ధంలో తూర్పు జర్మనీ పశ్చిమ జర్మనీ కంటే ఎన్నో రెట్లు అధికంగా నష్టపడింది పాసిజంతుంది నిమ్నక్తిపొందిన అనంతరం తొలి పదిసంవత్సరాలకాలం. యీ యుద్ధ వినాశనాన్ని తూర్పు కోలుకోవడానికి పట్టింది. హిట్లర్‌ముఠా జరిపిన దురాగతాలకు, జుతరరాజ్యాలకు జుంతపరుగు నష్టపరిహారం చెల్లించినది కూడా తూర్పు జర్మనీయే.

దేశ విభజన, మరిన్ని అడనపు యిబ్బందులకు కారణ భూతమైంది, తూర్పు జర్మనీలో యిండస్ట్రియల్ పరిశ్రమ వున్నమాట నిజమే. అయితే అదుపని అవసరమైన లోహాలు, ముడిసరుకులు మాత్రం యీ ప్రాంతంలో కొరవడినవి. యుద్ధానికిముందు 6 శాతం మాది యినుము, 3 శాతం గట్టిబొగ్గు, ఒక శాతం దుక్కు యినుము, 7 శాతం ఉక్కు మాత్రమే యీ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యేవి. అనాటికి పశ్చిమ జర్మనీలో 120 శాతం వైగా అత్యావసరిక ఖనిజాలు వున్నవి. తూర్పు జర్మనీ ప్రాంతంలో వాటి సంఖ్య 5 మాత్రం. అవైనా దాలా పూతన కాలపువి. గట్టి బొగ్గు, ఇనుము, ఉక్కు, ప్రధానంగా పుత్పత్తి అయ్యే తూర్ పారిశ్రామిక జిల్లా పశ్చిమ జర్మనీలోనే వుంది.

సంపత్సరానికి 90 రోజులు

1936 నాటి జర్మనీతో పోల్చితే యీనాటి తూర్పు జర్మనీ రాజ్యం విస్తీర్ణం మూడోవంతు మాత్రమే. అయినా 1963 నాటికే తూర్పు జర్మనీ 1936నాటి జర్మనీపారిశ్రామిక ఉత్పత్తి స్థాయిని అందుకో గలింది. 1970 నాటికి 1963 స్థాయిపై మరో 80 శాతం అభివృద్ధి సాధించాలనే లక్ష్యాన్ని తూర్పు జర్మనీ నిర్ణయించింది. అంటే 1949 లో స్థాపించబడిన యీ సోషలిస్టురాజ్యం 20 సంవత్సరాలలో తన పారిశ్రామికాభివృద్ధిని పదిరెట్లు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నది 1950కి పూర్వం ఒక పూర్తి సంవత్సరంలోగాని సాధింపలేనంత ఉత్పత్తిని ఈనాడు కేవలం 90 రోజుల్లోనే కార్మికవర్గం పూర్తిచేస్తున్నది. దీనినిబట్టే సంవత్సరానికి 90 రోజులనే ఒక పరికొత్త పామెత తూర్పుజర్మనీలో నానుక లోకి వచ్చింది.

లిగ్నైట్ ముడిసరుకు లభ్యమౌతుండడాన్ని బట్టే ఈ ప్రాంతంలో యింతసత్వర పారిశ్రామికాభివృద్ధి సాధ్యపడుతూవుంది. తూర్పుజర్మనీ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రాంతంలో సాలీనా 20 కోట్ల టన్నుల లిగ్నైట్ పుత్పత్తి చేయబడుతూవుంది. ఇది యీ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి ఆధారంగా తోడ్పడుతూ వుంది.

ఇందుకు తోడుగా తూర్పు జర్మనీ తన ముదిసరుకు వనరులను అభివృద్ధి పరచుకుంటూ వుంది.

తోటి సోషలిస్టు రాజ్యాల సాయం

సోవియట్ యూనియన్‌లో ఓల్గా తీరంలో నూనెలావుంటుంది ఫ్రెండ్‌షిప్ పైప్ లైన్ ద్వారా పెట్రోలియం సరఫరా అవుతున్నది. దీని ఆధారంగా పెట్రోలియం రసాయనాగం పరిశ్రమ త్వరగా అభివృద్ధి చెందుతూవుంది.

వందదేశాలతో వర్తక వాణిజ్యం

తూర్పు జర్మనీ పరికొత్తగా అనేక పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించింది. విదేశాలకు పారిశ్రామిక ఎగుమతులలో గణ్యత సాధించింది. వందదేశాలకు పైగా పెద్దపెద్ద పరిశ్రమలే యావత్తు ఎగుమతి చేయబడుతున్నవి.

దీనికోసం దేశంలో అతి ఆధునికమైన విధిమయ వస్తువుల పరిశ్రమలుకూడా అభివృద్ధి పర్చబడుతున్నవి. కృత్రిమ తోళ్ళ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతున్నది. ఒకకోటి 70 లక్షల జనాభా అవసరాలకు మించే యీ పరిశ్రమలు వివిధ విధిమయ వస్తువులను ఉత్పత్తి చేస్తున్నవి

జర్మనీ నరిగడ్డపై అవిచ్ఛిన్నరణ చెందిన ఈ రైతు కార్మిక రాజ్యం అన్ని రంగాలలోనూ దినదినాభివృద్ధి చెందుతూ అప్రతిహతంగా పురోగమిస్తూవుంది.

భవిష్యత్తుకుమార్గం

పశ్చిమజర్మనీ నుండి ప్రతిరోజూ కొంతమంది ప్రజలు జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ యొక్క పశ్చిమ సరిహద్దులు వచ్చి, ఆశ్రయం ఇవ్వవలసిందిగా కోరుతున్నారు. వారిలో అన్ని తరగతులకు చెందిన ప్రజలు ఉన్నారు. పశ్చిమ జర్మనీలో వారు ఆర్థిక ఇబ్బందులకో లేదా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించటం వల్ల అధికారుల ఆగ్రహానికి గురయి బాధలకు లోనయినందునో ఈ విధంగా వారు ఆ దేశాన్ని విడిచిపెట్టటం జరుగుతోంది.

ఇకపోతే యువకులలో సైనిక పర్యీసునుండి తప్పించుకోవాలనే తాపత్రయం గతంగా ఉండిరాజకీయంగా, ఆర్థికంగా భద్రత లేకపోవటం, మన స్వాతంత్ర్యాలలో వైముఖ్యం వల్లనూ, ఇక ఆ దేశాలలో ఉండలేక జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో కొత్తజీవితాన్ని ఆరంభించాలని వీరు ఆశిస్తున్నారు

పశ్చిమ జర్మనీనుండి తన్నే శరణార్థులలో డెమొక్రటిక్ రిపబ్లిక్‌కు చెందిన వారు

గ్రుయెన్ బెర్గర్

కూడ ఉన్నారు. వీరు గతంలో ఫెడరల్ రిపబ్లిక్ అధికారుల వాగాడంబరాలకు మోసపు మాటలకు బలి అయ్యారు.

కాంగోలోని ఈజిప్టు దౌత్యకార్యాలయం మూసివేత

కైరో, అక్టోబరు 6

అధికార వార్తాపత్రిక 'అల్‌అహ్రామ్' లియోపాల్డువిల్లేలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ తన రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసి వేయటానికి నిర్ణయించిందని నేడు తెలియజేసింది.

షోంబే ప్రభుత్వం తమ అధికారులను రెచ్చగొట్టేపనులు చేయవచ్చునని అలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉంచేందుకే ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకొన్నదని వర్తక తెలియజేసింది.

ఈ దర్యాగైకొన్నంత మాత్రానకాంగోతో సంబంధాలను తెగతెంపులు చేసుకోవటం కాదనీ ఎత్రిక పెల్లడించింది.

కైరోకు షోంబే రాక

కైరో, అక్టోబర్ 6

ద్వితీయ ఆఫ్రో ఆసియన్ దేశాల మహాసభలో పాల్గొనేందుకు కాంగో ప్రధాని షోంబే నేటి ఉదయం ఏథెన్స్ నుండి కైరో చేరుకున్నారు.

కైరో విమానాశ్రయంలో, 45నిముషాలపాటు ఒకమారుమూల ప్రదేశంలో ఉండవలసిన తర్వాత కైరో వెలువలవున్న అతిథి గృహానికి తీసుకపోబడ్డారు.

తొలి వార్తలు

"ఈ ప్రవర్తన అభ్యంతర కరమైనది మొత్తముమీదటనేను అభ్యంతరం తెలపదలచుకున్నాను మాకు స్నేహాను లెవరో శత్రువులెవరో ఇప్పుడు మాకు స్పష్టమయింది." అని షోంబే ఏథెన్స్‌లో తనను విమానంలో కలుసుకున్న వర్తకా విలేకరితో అన్నారు.

అసలు మొదటినుండి షోంబే ప్రయాణానికి అనేక అంతరాయాలు కలుగుతూనే ఉన్నాయి. లియోపాల్డ్ విల్లేలో కాంగో ప్రతినిధులకు వీసా లివ్వటానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ దౌత్యకార్యాలయం తుదికంటూ వ్యతిరేకించింది

ఐక్యఅరబ్ రిపబ్లిక్ కార్యాలయంలో కాంగో ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు దిపాజిట్ చేసిన పాస్‌పోర్టులు కొన్ని గంటలపాటు కనిపించనే కనిపించలేదు.

చివరకు విమానాశ్రయంలో రాయబార కార్యాలయోద్యోగులను కలుసుకోవటం అసాధ్యమయింది.

విమానం బయలుదేరే సమయ మయింది ఇక పాస్ పోర్టులు లేకుండానే కైరో బయలు దేరటానికి షోంబే నిర్ణయించు కున్నారు.

విమానం తుణంలో ఇక బయలుదేరుతుందన్న సమయానికి దౌత్య సంబంధమైన కారణాలవల్ల ప్రయాణం వాయిదా పడిందని పైలట్ ప్రకటించాడు 15 నిమిషాల అనంతరం ఐక్య అరబ్ రిపబ్లిక్ దౌత్యప్రతినిధి హానవి మస్తాఫా, డ్రోహి షోంబే దగ్గరకు వెళ్ళి, విమానంలో ఉన్న పదిమంది వ్యక్తుల సమక్షంలో ఆయనకు పాస్‌పోర్టులను అందచేశారు.

"నేను నిన్ను చూడను" అని దౌత్య ప్రతినిధితో షోంబే అన్నారు.

"నేను మీకు వీర్కోలు చేస్తేందుకు వచ్చాను మీ పాస్‌పోర్టులను తీసుకొన్నాను' అని ముస్తాఫా బదులు చెప్పాడు.

"నీవు ఇంతకు ముందుగానే రావలసి ఉంది" అని షోంబే అన్నాడు.

"ఆ విధంగా మీరు మాట్లాడరాదు. నా ప్రభుత్వానికి నేను ప్రతినిధిని ఆలస్యం కావటానికి మీరు కలించిన రాకపోకల పొకర్యాలు అస్తవ్యస్తంగా ఉండటమే కారణం" అని ముస్తాఫా సమాధానమిచ్చాడు.

"బయటకునడు". (గెటవుట్) అని షోంబే హూంకరించాడు

"నా ప్రభుత్వానికి ఇప్పుడు కేబుల్ ఇస్తాను నన్ను అవమాన పరచినందుకు నీకు కైరోలో తగినశాస్తి జరుగుతుంది అని ముస్తాఫా గర్జించాడు

కైరో అధికార్ల ప్రకటన

ఒక అమెరికా విమానం పోర్టు సయీద్ పైకి క్లిష్ట పరిస్థితిలో వుందని, అందువల్ల తమ విమానాన్ని అత్యావసరంగా కైరోవద్ద దించుకొనేందుకు అనుమతి ఇవ్వవలసినదిగా ఆ విమానం సిబ్బంది కోరినందుననే షోంబే విమానం దిగడానికి అనుమతి నిరాకరించవలసి వచ్చిందని స్థానికఅధికారులు చెప్పినట్లు రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు.

షోంబే సమస్యను కైరో మహాసభలో చర్చించే సూచన

కైరో, అక్టోబరు 5

ద్వితీయ ఆఫ్రో ఆసియన్ దేశాల మహాసభలో కాంగో ప్రధాని షోంబే పాల్గొనే సమస్య సమావేశ ప్రారంభంలో చర్చకు వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సమావేశ ప్రారంభంలోనే అధ్యక్షుడు నాసర్ ఉపన్యాసానంతరం ఆఫ్రికాదేశ ప్రతినిధులలో ఒకరు తన సమస్యను సభ ముందు తర్కుకు తీసుకవస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మహాసభలో షోంబే పాల్గొనటాన్ని తటస్థ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో అధిక సంఖ్యాకులు, రాజకీయ ఉపసంఘం వ్యతిరేకిస్తూ నిర్ణయించిన తదుపరే షోంబే విమానం కైరోలో దిగటానికి అనుమతినిరాకరించవలసింది

ఆఫ్రికాదేశాల ప్రతినిధులమధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగిన అనంతరం. షోంబేను మహాసభ బహిష్కరించాలని రాజకీయ ఉపసంఘం నిర్ణయించింది లైబీరియాప్రతినిధివర్గ సభ్యులు కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రసంగించినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యపై ఆఫ్రికా దేశాల మెజారిటీ అభిప్రాయాన్ని అనుసరించటానికి భారత ప్రతినిధివర్గం నిశ్చయించుకున్నందువలన తర్వాల తందర్భంలో భారత ప్రతినిధివర్గం సమావేశానికి హాజరు కాలేదు.

అక్టోబర్ మధ్యలో బియ్యం, ధాన్యం ధరల నిర్ణయం

లోక్‌సభలో ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

ఈ నెల మధ్యలోనే కేంద్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్ కడణంలో బియ్యం, ధాన్యం ధరలను ప్రకటించగలదని ఆహార, వ్యవసాయ కార్యాలయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మూడవశతేదీన లోక్‌సభలో ప్రకటించాడు.

శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి అడిగిన ఒక అత్యవసర ప్రశ్నకు సమాధానంగా ఆయన యీ విషయం చెప్పారు.

ధాన్యం, బియ్యం గోధుమల ధరలగురించి ప్రభుత్వానికి సలహా యిచ్చేటందుకు ఏర్పాటు చేసిన శ్రీయల్. కె యూ కమిటి ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది.

ధరల కమిషన్‌కు నివేదిత వలసిన అంశాలను గురించి కూడా యీ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సులను అంద చేసింది

ఈ ధరల నిర్ణయం ఫలితంగా తోన్లసమస్య రవాణా ఎత్తివేయడం జరుగుతుందా అని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించాడు.

బియ్యానికి సంబంధించిన మేరకు ఆ విషయం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది గోధుమ విషయం మాత్రం వచ్చే వంటలవరకు జరుగదు అని మంత్రి జవాబిచ్చారు.

ఇటీవల జరిగిన రాష్ట్రవ్యవసాయమంత్రుల సభ చేసిన ముఖ్యసిఫార్సులను కూడా ఆయన యీ సందర్భంలో ప్రస్తావించాడు.

నేపాల్‌లో చైనాచే కాలువ నిర్మాణం

పారిస్, అక్టోబర్ 4

వ్యవసాయ అవసరాలకు, నేపాల్‌దేశంలో చైనా ఒక కాలువను విస్తరించి ఇచ్చు ఒక చైనా-నేపాల్‌దేశాలమధ్య ఒప్పంద జరిగిందని 'నవచైనా వార్తాసంస్థ' తెలిపింది.

పెకింగ్‌లో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. చైనాదేశం తరపున విదేశాంగ మంత్రి చెన్ యీ, నేపాల్‌దేశం తరపున ఉప ముఖ్యమంత్రి శ్రీసూర్యబహాదూర్ థాపా సంతకాలు చేశారు. ప్రధాని టి ఎన్ బై సంతకాలు జరిగేటపుడు అక్కడే వున్నారు.

క్యాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన అవసరమట

జనసంఘం వైఖరి

జలంధర్, అక్టోబరు 5

క్యాశ్మీర్‌లో శాంతి పరిస్థితులను నెలకొల్పేందుకు, సమర్థవంతమైన, విజయంతో కూడిన పరిపాలనను ఏర్పాటు చేసేందుకు క్యాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని అఖిల భారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు.

క్యాశ్మీర్‌లోని వస్తుతరాజకీయ నాయకులపై ఆధార పడకుండా కేంద్ర ప్రభుత్వం క్యాశ్మీర్ ప్రజలపై విశ్వాసం ఉంచటమే మంచిదని నేడిక్కడ ఆయన ఒక ప్రకటన చేశారు.

అఖిల ట్రేడ్‌యూనియన్ల సభ

13, 14 తేదీల్లో జరపడానికి నిర్ణయం

అహ్మదాబాద్, అక్టోబరు 5

అధిక ధరలపట్ల, నానాటికి అధ్వాన్నం అవుతున్న ఆహార పరిస్థితిపట్ల తమ ఆందోళన వ్యక్తం చేసేటందుకు యీ నెల 13, 14 తేదీలలో ఇక్కడ అఖిల భారత స్థాయిలో వివిధ కార్మిక సంఘాల సభ జరుగనున్నది.

దేశవ్యాపిత జనరల్ సమ్మెకు సిద్ధపడుచున్నట్లుకూడా యీ సభలో చర్చిస్తామని, యీ సమావేశాన్ని యేర్పాటు చేస్తున్న మహా గుజరాత్ జనతా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ విన్న ఇక్కడ చెప్పారు

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజదూర్ సభా, యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, బ్యాంకులు, జీవితబీమా ఉద్యోగుల సంఘాలు యీ సభలో పాల్గొనగలవని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ ఎస్ ఎ డాంగే, శ్రీ త్రిదీప్‌కుమార్ చౌదరి, శ్రీ మధులిమాయే శ్రీ ప్రభాత్‌కార్ ప్రభృతులు ఈ మహాసభలో పాల్గొనగలరని తెలుస్తున్నది. హింద్‌మజ్దూర్ సభాయితీ తరపున శ్రీ బిమాయే పాల్గొంటాడు.

ఈ సమావేశానికి హాజరయ్యే విషయమై హింద్ మజ్దూర్‌సభ ఇంకా తన అంగీకారం తెలుపలేదని శ్రీ యాగ్నిక్ తెలిపారు.

బోనస్, అధికధరల ఎలవెన్సు, తదితర సమస్యలను గురించి కూడ ఈ సమావేశం తర్చించుతుంది.

ఏథెన్స్‌లో ఇథోపియా రాజుతో షోంబే

ఏథెన్స్, అక్టోబరు 5

ద్వితీయ ఆఫ్రో ఆసియన్ దేశాల మహాసభలో పాల్గొనేందుకు వస్తూ ఏథెన్స్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొంటున్న ఇథోపియా రాజు హైలీసిలాసీని కాంగో ప్రధాని షోంబే కల్సుకున్నారు.

కైరోలో తమకు జరిగిన అపమర్యాదకు ఇథోపియా రాజు ఆగ్రహం వ్యక్తపరచారని షోంబే చెప్పినట్లు

ద్వితీయ ఆఫ్రో ఆసియన్ దేశాల మహాసభలో పాల్గొనేందుకు నేటి రాత్రి ఏథెన్సు నుండి కైరోకు బయలు దేరుతానని కాంగో ప్రధాని షోంబే ప్రకటన కావించారు.

తర్జనభర్జనంగా నిర్వహిస్తున్న, పాశ్చాత్యేతర కారంగల కాంగో ప్రభుత్వ ప్రధానిని ఈ మహాసభలో పాల్గొనకుండా నివారించటానికి ఎవరికీ అధికారంలేదని ఆయన తన ప్రకటనలో అన్నారు.

నేటి ఉదయం ఏథెన్స్ చేరగానే షోంబే పత్రికాగోష్ఠి జరిపారు.

కైరోకు ఎప్పుడు బయలుదేరేది, ఏ విమానంలో బయలుదేరేది పత్రికావిలేకరులకు తెల్పటానికి షోంబే నిరాకరించారు.

ప్రణాళికావ్యయం రు 21,500 కోట్లు ?

నిర్ణయించే సమస్యపై ప్రణాళికా సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 5

నాల్గవ ప్రణాళికావ్యయం 21 వేల 5 వందల కోట్లుగా నిర్ణయించే సమస్యను గురించి నేడు ప్రణాళికాసంఘం పరిశీలించింది. ప్రణాళిక రెండవ వరుసలో ఈ వ్యయాన్ని మరో వెయ్యికోట్ల రూపాయలు పెంచడానికి వీలుగా ఈ ప్రతిపాదనను ది.

ప్రణాళిక మొదటి రెండుమూడు సంవత్సరాలలో లభ్యమయ్యే అదనపు వనరులను బట్టి ఈ వెయ్యికోట్ల అదనపు వ్యయం పెంచడం ఆధారపడి వుంటుంది.

అయితే, అధికమైన ప్రణాళికావ్యయాన్ని గురించి, దానిని ఘట్టాలవారీగా అమలుజరపాలా లేదా అనే విషయం గురించి ఒకటి రెండు రోజులలోనే నిర్ణయం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రణాళిక వ్యయంలో మొట్టి పెంపుదల జరిగినప్పటికీ మొత్తం వ్యయం రు 22,500 కోట్లకంటె మించదు. ప్రణాళిక వ్యయం రు 24 వేల కోట్లు ఉండాలన్న కొరి ప్రతిపాదనను పదలుకొన్నదని తెలుస్తున్నది. అందులాటలోవున్న వనరుల పరిమితికి మించి అతిగా ప్రణాళికావ్యయం ఉండరాదని వనరుల పరిశీలన కమిటీ ప్రకటించిన అభిప్రాయాను పారంగానే జరిగినట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన ప్రణాళికా సంఘం సర్వుల్లో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రణాళిక కాల సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ పాల్గొన్నారు ప్రణాళికాసమీక్షణం, వివిధరంగాలకు చెందినకార్యక్రమాలమధ్య వ్యయంపంపకం గురించిన ప్రణాళికా సంఘ సిఫారసులను ఈనెల 13 వ తేదీన కేంద్ర మంత్రివర్గం పరిశీలిస్తుంది. తదనంతరం ప్రణాళిక ముసాయిదాలను రాష్ట్రాలముఖ్యమంత్రులకు పంపుతారు. అనంతరం ఈనెల 27, 28 తేదీలలో ఇక్కడ జరిగే జాతీయ అభివృద్ధిమండలి సమావేశం ఈ ప్రతిపాదనలను పరిశీలించి ధృవీకరిస్తుంది.

కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన అవసరమట

జనసంఘం వైఖరి

జలంధర్, అక్టోబరు 5

కాశ్మీర్‌లో శాంతి పరిస్థితులను నెలకొల్పేందుకు, సమర్థవంతమైన, విజయంతో కూడిన పరిపాలనను ఏర్పాటు చేసేందుకు కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని అఖిల భారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు.

కాశ్మీర్‌లోని వస్తుతరాజకీయ నాయకులపై ఆధార పడకుండా కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలపై విశ్వాసం ఉంచటమే మంచిదని నేడిక్కడ ఆయన ఒక ప్రకటన చేశారు.

3వప్రణాళికాంతానికి లక్ష పోస్టాఫీసులు

శ్రీ భగవతి ప్రకటన

పిరోజ్‌పూర్, అక్టోబరు 4

దేశంలో కొత్తగా ఇంకా 20 వేల పోస్టాఫీసులు ప్రారంభించడం జరుగుతుందని, వీటితో మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి, లక్ష పోస్టాఫీసులు పూర్తవుతాయని, తపాలా శాఖ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ పంజాబ్ సర్కిల్ వీడవార్షికోత్సవ సమావేశమును, పిరోజ్‌పూర్ జిల్లాలోని మోగావద్ద ప్రారంభిస్తూ కేంద్ర రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ బి. భగవతి వెల్లడించారు.

ప్రస్తుతం పంజాబ్‌లో 5 వేల 3 వందల పోస్టాఫీసులు వున్నాయని, ఇంకా 11 వందల పోస్టాఫీసులు కొత్తగా మూడవ ప్రణాళికాంతానికి ప్రారంభించటం జరుగుతుందని వీరు తెలియజేశారు.

నెహ్రూ జీవితంపై సోవియట్ వార్తా చిత్రం

మాస్కో, అక్టోబర్ 4

నెహ్రూ జీవితంపై సోవియట్ వార్తా చిత్రం నెహ్రూ 75 వ జయంతి సందర్భం 14 వ తేదీన విడుదల చేయబడుతుంది నెహ్రూ తన బాల్యం గడిపిన ఆనందభవన్ చిత్రంతో ఈ చిత్రం ప్రారంభమవుతుంది సోవియట్ - భారత దేశాలమధ్య స్నేహం ఏ విధంగా దినదినాభివృద్ధి చెందిందీ దూపి అనేక దృశ్యాలు యిందులో ఉంటాయి.

1927లో శ్రీ నెహ్రూ మాస్కో వచ్చిన నటి దృశ్యాలు ఆ తదుపరి భారత ప్రధానిగా 28 సంవత్సరాల అనంతరం సోవియట్ పర్యటనప్పుడు దృశ్యాలు ఉన్నాయి.

ఆ తరువాత ఆకస్మాత్తుగా నెహ్రూ మృతి 1964 మె 27 వార్తను చెప్పి సోవియట్ ప్రజలను ఈ వార్త ఎంత విచారంలో ముంచిందీ తెలిపే దృశ్యాలను చిత్రీకరిస్తుంది. ఢిల్లీలోనంతిమ దృశ్యాలనుకూడ చూపుతుంది. త్రివేణీ సంగమంలో నెహ్రూ భౌతిక అవశేషాలను కల్పిన దృశ్యాలతో "నెహ్రూ చిరస్మరణీయుడు భారతదేశ చరిత్రలోను అనువిశ్వం లోనే మహా సమ్రాట్టులలో గొప్ప వారు" అనే వ్యాఖ్యతో ఈ చిత్రం ముగుస్తుంది.

మాదు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి టి రామాంజనేయులు ఆయన పత్నినుండి వరద బాధితులున్నంత నేపు వరదనీటిలో రబ్బరు ట్యూబ్ సహాయంతో తేలుతూ, ఆవదలో వున్న అనేకమంది అభాగ్యులను అదుకొని, రక్షించారు.

మాచర్ల ప్రజలకు భువనగిరినుండి విరాళం

భువనగిరి, అక్టోబరు 4

నల్లగొండజిల్లా భువనగిరి పురప్రముఖులు మొన్న సమావేశమై మాచర్ల వరద బాధితులకు సహాయం చేయటకు నిశ్చయించారు. వెంటనే భువనగిరి వర్తక సంఘంవారు వెయ్యిన్నూటపదహార్లు, యాదగిరిగుట్ట దేవస్థానంవారు వెయ్యి న్నూట ఎదహార్లు యిచ్చారు.

ఇంకా మున్సిపల్ సి. సి బ్యాంకు, తదితర సంస్థలనుండి, ఇతర ప్రముఖుల నుండి సేకరించిన మొత్తం మూడువేలరూపాయలు. అట్టి డబ్బులో స్థానిక వ్యాపారులనుండి సరసమైన ధరలకు దుప్పట్లు, దోపుడు దీరెలు మున్నగునవి కొని, ఆర్. డి. వో కు అందజేసి మాచర్ల వరదబాధితులకు పంపమని కోరారు.

నల్లగొండ జిలాకలెక్టరు మొన్న మాచర్ల వరదబాధితుల గురించి వెయ్యి బస్తాల బియ్యం ఎగుమతి చేయమని విజ్ఞప్తి చేయగా, భువనగిరి సిడిసేట్‌వారు తారీందారా వెయ్యి బస్తాల బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎగుమతి చేసినారు. (పి. వి)

మాచర్ల జల ప్రళయంలో మృతులసంఖ్య

36 అని అధికార ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 5

సెప్టెంబరు 29 వ తేదీన మాచర్లలో సంభవించిన జలప్రళయంలో మొత్తం తమ సంభవించిన వారి సంఖ్య 36 అని నేడు అధికార ప్రకటన వెలువడింది.

70 మంది వరదలో కొట్టుకుపోయినట్లు వచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ఇంతకు ముందు వందమందివరకు తనిపోయి ఉంటారని భావించబడింది. కాని ఇప్పుడు జరిపిన పరిశీలనను బట్టి 10 మంది మాత్రమే వరదలో కొట్టుకుపోయినట్టు తేలింది అని ఆ ప్రకటనలో ఉంది. తనిపోయిన 36 మందిలో 11 మంది పురుషులు, 14 మంది స్త్రీలు 11 మంది పసిపాపలు ఉన్నారని ఆ ప్రకటన తెలిపింది.

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ తన కెనడా పర్యటన ప్రారంభించింది.

తాడిపత్రి తాలూకాలో ఆహార సంక్షోభం

చినపోలమాడ గ్రామంలో ఆకలిచే ఒక రైతు మరణం

చినపోలమాడ, అక్టోబరు 4

తాడిపత్రి తాలూకాలో పేద ప్రజలలో అధికసంఖ్యాకులు తిండికి గింజలు లేక మలమల మాడిపోతున్నారు అక్టోబరు 2వ తేదీన ఒక రైతు ఆకలిబాధను తట్టుకోలేక మరణించాడు. మొత్తం తాలూకా అంతా ఆహార సంక్షోభం అలముకొని ఉంది

చినపోలమాడ గ్రామ సర్పంచి అధ్యక్షులు శ్రీ ఓబుల నారాయణరెడ్డి ఈ విషయాన్ని వెల్లడిస్తూ ప్రభుత్వం వెంటనే జోక్యం కలించుకొని గ్రామీణ ప్రాంతాలలో చౌక దిపోలు తెరవాలని విజ్ఞప్తి చేశారు.

బిరేన్‌మిత్రా అవినీతి చర్యలపై దర్యాప్తు జరపాలి

రాష్ట్రపతికి పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 5

అధికారకృషలాని నాయకత్వంలో 19 మంది పార్లమెంటు సభ్యులతోకూడిన ప్రతినిధి వర్గం రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కల్సుకొని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రాపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కమీషన్‌ను నియమించి విచారణ జరిపించవలసినదిగా కోరారు.

జాతీయ అవినీతినిరోధక పదక్షుతరపున ఈ ప్రతినిధివర్గం రాష్ట్రపతిని కలుసుకొని అరగంటసేపు తర్చలు జరిపింది.

సమావేశానంతరం ప్రతినిధివర్గ నాయకుడు సత్యదేవ కరణి ప్రకటన కావిస్తూ బిరేన్‌మిత్రాపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలను వివరించామని వెంటనే తగినచర్యలు గైకొనవలసినదిగా రాష్ట్రపతిని కోరామని, బిరేన్‌మిత్రా తన పదవికి వెంటనే రాజీనామా ఇవ్వాలని తెలియజేశామని తెల్పారు.

ఒరిస్సా పనసత్యులు, పార్లమెంటు సభ్యులు కొందరు కొద్దికాలం క్రితం రాష్ట్రపతికి బిరేన్‌మిత్రా అవినీతి చర్యలను వివరిస్తూపంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీప్రతాప్ సింగ్ కైరాన్‌పై విచారణ జరిపిన విధంగా కమిషన్‌ను నియమించి దర్యాప్తు జరిపించవలసినదిగా కోరుతూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించిన విషయాన్ని ఆచార్య కృపలానీ రాష్ట్రపతి దృష్టికి తెచ్చారని ప్రతినిధి వెల్లడించాడు

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎ. డి మణి (ఇండి), దయారాయ్‌పటేల్ (స్వ) లాల్ జగన్ నారాయణ్‌లాల్ (ఇండి) లోకనాథ్ మిశ్రా (స్వ) రాజా యస్ పి. సింగ్‌దేవ్(స్వ) వి యమ్. భోర్డియా (జనసంఘ), ముల్కాగోవిందరెడ్డి (యస్ యస్. పి) మహమ్మద్ కోయా (ముస్లిమ్‌లీగ్), అబ్దుల్ ఘనిదార్ (ఇండి) మేజర్ సుర్‌జోగ్‌రాజా ఉన్నారు.

వచి కెరటాలగొంపాయాలు' అన్నమాటలతో ముగుస్తుంది.

నెహ్రూపట్ల సోవియట్ ప్రజల ఆత్మీయత ఉట్టిపడేటట్లు ఈ వార్తా చిత్రం చూపుతుంది.

జోర్డాన్ నదిపై డామ్ నిర్మాణం ప్రారంభం

అరబ్బు శిఖరాగ్ర సమావేశ నిర్ణయాన్ననుసరించి

అమ్మాన్ (జోర్డాన్), అక్టోబరు 5

జోర్డాన్ నదీజలాలను వినియోగించుకొనే అందుకు ఇజ్రాయిల్ తలపెట్టిన చర్యలకు విరుగుడుగా అరబ్ రాజ్యాలు ప్రారంభించిన మొదటి డాం పనికానికి నిన్న అదానియా అనేచోట ప్రారంభోత్సవం జరిగింది.

యార్మక్ నదిపై అరబ్ రాజ్యాలు తలపెట్టిన మొదటి డాం వల్ల ఇజ్రాయిల్‌దున్న సమస్య విఫలమౌతుందని జోర్డాన్ అభివృద్ధి బోర్డు ఉపాధ్యక్షులు అబీరాహిల్ యీ సందర్భంలో చెప్పారు.

ఆంధ్ర యూనివర్సిటీ

వాల్తేరు, అక్టోబరు 5

1964 జూలైలో నిర్వహించబడిన యం. ఇ. డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నంబర్లు ఈ దిగువ ఇవ్వబడ్డాయి

యం. ఇ. డిగ్రీ

సెకండ్ సెమిస్టర్, జూలై 64

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

మెషీన్స్ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో కృతార్థులైనవారు. 15 16 18 19 23 24 25 26

అడ్వాన్స్ మాతమేటిక్స్ II: 17 21 22 27 28

ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ : 17 20

పవర్ సిస్టమ్ ఎనాలిసిస్, స్టెబిలిటీ 20

ట్రాన్సియన్స్ ఇన్ లైనియర్ సిస్టమ్ 17 20 21 22 27 28

జర్మన్ 17 20 21 22 27 28

సెమినార్ 17 20 21 22 27 28

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

మెషీన్ డిజైన్

మొత్తంపరీక్షలోస్కాలర్‌షిప్ సంపాదించారు :29 30

అడ్వాన్స్‌డ్ మాతమేటిక్స్ II 31 32.

మెకానికల్ వైబ్రేషన్. 31

ఎలక్ట్రికల్ సబ్జెక్టు - అడ్వాన్సు స్టూయిడ్ మెకానిక్స్ 32

సెమినార్ : 31 32

జర్మన్ : 31

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో కృతార్థులైన విద్యార్థుల నంబర్లు తర్వాత ప్రకటించబడతాయి.

భారత - చైనా సరిహద్దుసమస్య

తగాదా పరిష్కారానికి నాజర్ కొత్తప్రతిపాదన

శ్రీమతి సిరిమావో బండారనాయకేతో చర్చించినట్లు వార్త

కైరో, అక్టోబరు 4

భారత-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుటకు, అలీన కొలంబో రాజ్యాలు తమ కృషిని తిరిగి కొనసాగించటానికి ఆరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాజరు సరికొత్త ప్రతిపాదన చేసినట్లు నేడిక్కడ అధికారరీత్యా తెలిసింది.

కొలంబోలో జరిగిన ఆరు అలీన రాజ్యాలకు అధ్యక్షత వహించిన, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేను నాసర్ కలుసుకొని, భారత - చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుటకు తన సరికొత్త ప్రతిపాదన గురించి ఆమెతో చర్చించారు.

గతరాత్రి శ్రీమతి బండారనాయకే ఇస్తేష్టున్న హిల్టన్ హోటల్‌లో నాసర్ ఆమెను కలుసుకొన్నారు.

ఆమెతో 30 నిమిషాలు పైగా వీరు చర్చలు జరిపారు.

ప్రస్తుతం కయిరోలో జరుగుతున్న రెండవ అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో, కొలంబోలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆరు అలీన రాజ్యాలుకూడా పాల్గొంటున్నాయి అందుచేత భారత-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి తను కొత్తగా చూచించే ప్రతిపాదన గురించి మిగతా కొలంబో రాజ్యాలతో గూడ నాసర్ చర్చించ వచ్చునని ఇక్కడ అనుకొంటున్నారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలనుచైనా తిరస్కరిస్తూ వున్నందువల్ల ఏర్పడిన పరిస్థితిపై ఈ అలీన రాజ్యాల అభిప్రాయాలను ఆసియన తెలుసుకొనగలరని ఇక్కడ భావిస్తున్నారు

కొలంబో రాజ్యాలు తమ ప్రతిపాదనలు జేసి రెండు సంవత్సరాలు కావస్తున్నది వాటిని చైనా తిరస్కరించి వ్యవహరిస్తున్నది. అందుచేత ఈ సరిహద్దు వివాదంలో తర్వస్సమైన పరిస్థితి యుతాతథంగానే వుంది.

మిగతా అయిదు కొలంబో రాజ్యాలను కలుసుకున్నట్లయితే, చైనాను ఒప్పించటానికి ఏం చేయవలసి వుంటుంది అని వారిని నాసర్ అడగవచ్చని, ఇక్కడ అనుకొంటున్నారు

నిన్న భారత ప్రధాని శ్రీశాస్త్రి ప్రెసిడెంట్ నాసర్‌ల మధ్యజరిగినసంభాషణలలోముఖ్యంగా భారత - చైనా సరిహద్దు వివాద సమస్యే ప్రాధాన్యం వహించిందని తెలిసింది.

ఈ సంప్రతింపులు ఇలా వుండగా, భారత-చైనాదేశాల మధ్య సంప్రతింపులు జరగటానికి ప్రతిబంధకంగ వున్న లడక్‌లోని ఏడు మిలటరీ పోస్టుల నుండి చైనా ఉపసంహరించుకోవాలని చైనాకు తనుసంచించినసందేశానికి, చైనానుండి జవాబు కొరకు శ్రీమతి సిరిమావో ఎదురు చూస్తున్నారు

కొలంబో పర్యటనకు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వెళ్ళినపుడు వారితో భారత చైనా సరిహద్దు వివాద విషయం తర్చించిన తరువాత శ్రీమతి సిరిమావో ఇటువంటి సందేశాన్ని చైనా ప్రభుత్వానికి పంపించటం జరిగింది, ఇప్పుడు దానికి సమాధానంకోసం ఎదురు చూస్తున్నారు

మహబూబ్‌నగర్

(1 వ పేజీ తరువాయి)

కోసం జిలా కలెక్టరుకు లక్షం రూపాయలు మంజూరు చేసినట్లు గూడా మంత్రి తెలియజేశారు.

వనపర్తి తదితర ప్రాంతాలకు నియ్యం, గోధుమలు సంపడంతోపాటు, మందులు, కలరా నిరోధక టీకాలు, వైద్య సిబ్బందిని కూడా పంపినట్లు ఆయన చెప్పారు.

అమలులోఉన్న కట్టుపనకాలం ఈ ప్రాంతమంతా శిస్తు బకాయిలను, తక్కువపని దినాల వసూళ్ళనువాయిదావేయవలసినదని కలెక్టరుకు చెప్పడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉన్న పంటలు ఎండిపోకుండా తెగిపోయిన చెరువుల్లో నీటిని నింపచేసేందుకు కట్టలు వేయవలసినదిగా ఇరిగేషన్ ఇంజనీర్లను కోరామనికూడా ఆయన చెప్పారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయబడినట్లు కూడా తెలియ జేశారు. రోడ్ల మరమ్మత్తులకు, పరకాల సాగర్‌ధాం మరమ్మత్తులకు 5 లక్షల రూపాయలు వ్యయమవుతుందని అంచనా వేసినట్లుచెప్పారు. పరకాలసాగర్ డాం నిర్మాణ వ్యయం దాదాపు 40 లక్షల రూపాయలని ఆయన అన్నారు.

వనపర్తి ఆస్పత్రి

SEVEN SEAS PUBLISHERS OF THE GERMAN DEMOCRATIC REPUBLIC

Offer you a unique possibility of reading good & cheap books

SEVEN SEAS PUBLISHERS bring out

★ Works by American, British and other English-speaking authors

★ German Literary works translated into English

Naked Among the Wolves	By Bruno Apitz who lived through a notorious II World War Nazi Concentration Camp to write this World famous Novel
Spooks in your Cupboard (Rs 2-50) 19th century British ghost stories	Editor Kay Pankey
Sea Tales of the Seven Seas (Rs 2-50)	By famous authors like Edgar Allan Poe, Frank Stockton Stephen Crane Jack London William Scoresby Joseph Conrad Herman Melville
Adventures of a Young Man (Rs 1-50)	Personal Short Stories by John Reed
Following the Sun (Rs 2-50)	India Australia and South Africa are represented in this rare collection of short stories
The Fallow Years Novel of Sorb village (The Sorbas are a national minority in the GDR)	By Jurij Brezan, A Sorb poet and writer Translated from German
They Lived to See It (Rs. 2-50)	Stories by twenty German Authors who all survived the sentence of death under the Nazis
The Death of General Moresu (Rs 2-50)	By Willi Bredel
Four tales of times Past and present	Translated from German
City on a Hill (Rs 2-50) A quarter of tales in their first English translation	By Stephan Hermlin

SEVEN SEAS BOOKS are avaiable throughout the world.

In India the distributors are:

PEOPLE'S PUBLISHING HOUSE,
Rani Jhansi Road, New Delhi

NATIONAL BOOK AGENCY,
12 Bankim Chatterjee Street, Calcutta

NEW CENTURY BOOK HOUSE,
199 Mount Road, Madras

Read

INFORMATION BULLETIN

Published by the

TRADE REPRESENTATION OF THE GERMAN DEMOCRATIC REPUBLIC

For Information About:

★ INDUSTRY
★ TRADE
★ AGRICULTURE
★ EDUCATION
★ THEATRE
★ SPORT
★ UNIVERSITIES
★ SCHOOLS
★ VOCATIONAL TRAINING
★ *Policy of G D R*
★ CULTURAL PERSONALITIES

In Short about

LIFE OF THE PEOPLE IN THE GERMAN DEMOCRATIC REPUBLIC

The

INFORMATION BULLETIN

Is richly illustrated and available in ENGLISH, HINDI, BENGALI and MARATHI

Subscription rate Rs 2/- per annum

For English and Hindi Bulletin write to
INFORMATION OFFICER
12, Kautilya Marg,
NEWDELHI

For Bengali Bulletin
TRADE REPRESENTATION OF G D R.
Branch office, Faraday House,
P-17, Mission Row Extension,
CALCUTTA.

For Marathi Bulletin
TRADE REPRESENTATION OF G D R
Branch office, Mistry Bhawan,
122, Dinshaw wacha Road,
BOMBAY

ఆంధ్రా యూనివర్శిటీ స్నాతకోత్సవం

వాల్తేరు, అక్టోబరు 6

వాల్తేరులో ఆంధ్ర విశ్వ విద్యాలయ ఆవరణలో 64 డిసెంబరు 12 న సాయంత్రం 5 గంటలకు స్నాతకోత్సవం జరుగుతోంది. ఈ సమయంలో హాజరైనా కాని హాజరు గాకుండా కాని డిగ్రీలు పొందగోరిన వారు నిర్ణీత దరఖాస్తు ఫారములను పూర్తి చేసి తలానాను జతపరిచి నవంబరు 21 లోగా రిజిస్ట్రారుకు పంపాలి

రేడియో

గురువారం, అక్టోబరు 8
శక 1886 ★ ఆశ్వయుజ 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 దేవీ నవావరణ కీర్తన 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 భక్తరంగు 7-30 ఎమ్. సి. వి జగన్నాధాచార్యులు: 8-00 అం. వా 8-15 ప్రాంజలి 8-30 నాదస్వరం: 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 హై. రిలే, 1-00 ఎమ్. సి. వి జగన్నాధాచార్యులు: 1-30 వాద్య సంగీతం, 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా 6-15 హై రిలే: 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు 7-30 సిర్మ్ సంగీతం: 7-45 మ. రిలే, 8-30 ధి. రిలే: 8-40 అరిజసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామసంగీతం: 9-30 ధి రిలే: 10-00 సంగీత రూపకముల నుండి పాటలు: 10-15 ఎమ్. పి హెచ్ కృష్ణమాచార్యుల కృతులు: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 వి. రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం: 7-30 ఎమ్. సీతారామానుజాచారి: 7-45 సంగీతశకలం: 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 చిత్రసీమ: 1-40 హిం వా: 1-50 తె వా: 2-00 సుగంధసంగీత: 2-10 ఉ వా: 2-20 ఓంకార్‌నాథ్ ఠాకూర్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-30 హై. వి. వలె: 7-00 తె. వా: 7-15 హై వి. వలె 7-45 మ రిలే 8-30 ధి రిలే: 8-45 స్వర్‌మండల్: 8-55 ప్రస్తుతాశము: 9-00 ఆం. వా: 9-15 ఉ వా: 9-30 ధి. రిలే: 10-00 ఇయార్: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 12-30 హై ఎ. వలె: 1-00 ఎమ్. సీతారామానుజాచారి: 1-30 హై. ఎ. వలె, 2-10 క్లారినెట్: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ఆహార కొరతను ఎదుర్కొనుట-బంజరుభూముల సాగు: బి వి రమణరావు ప్రసంగం: 7-40 విరామసంగీతం: 7-45 హై ఎ. వలె, 8-30 ఎమ్. సీతారామానుజాచారి: 8-50 హై ఎ. వలె: 9-15 ఆంగ్లమున: 9-30 హై ఎ. వలె: 10-00 క్లారినెట్ 10-30 హై. ఎ. వలె: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మ. ఎ వలె: 7-00 తె. వా: 7-15 దీక్షితుల నవావరణకృతి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 సమాప్తి.

1-00 ఎమ్ బి సింగమ్మ: 1-30 అం వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా 6-05 మ ఎ వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వయోలిన్: 7-00 తె వా: 7-15 వాద్యగోష్ఠి: దేవీకృతులు: 7-30 ఎమ్ బి. సింగమ్మ 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 క్రోకలు కోకిల పాటలు: 8-55 ప్రస్తుతాశం: 9-00 అం వా: 9-15 ఆంగ్లమున: 9-30 ధి. రిలే: 10-00 మ. ఎ వలె: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన

బుడమేటివరదవల్ల లక్ష ఎకరాలు; అప్పాపురం ప్రాజెక్టుక్రింద 25000 ఎకరాల పంట ముంపు

వరదల మూలంగా జరిగిన నష్టకష్టాలపై మరికొన్ని వివరాలు:

భవిష్యత్తుకు మార్గం

(4 వ పేజీ తరువాయి)

కునే అవకాశం ఉందని వ్రేహితులు చెప్పటంలో ఈ తమ డెమొక్రటిక్ రిపబ్లిక్ కువచ్చారు. గెర్‌హార్డు కీపెన్ వయస్సు 23 సంవత్సరాలు. ఆయన వ్యవసాయ కార్మికుడు. అతడు తన తల్లి దండ్రులు, సోదరీ, సోదరులతో కలసి పశ్చిమజర్మనీ నుండి డెమొక్రటిక్ రిపబ్లిక్‌కు వలస వచ్చాడు. సాగ్సనీలోని ప్రిబ్లిగ్ వద్ద నివాసాన్ని ఏర్పాటుచేసుకున్నారు. డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో స్థిరనివాసం ఏర్పరచుకునేముందు పశ్చిమ జర్మనీలోని ఒక కామందు వద్ద కీపెన్ పనిచేస్తూ వుండేవాడు. ప్రతిరోజూ తెల్లవారుజామున 5 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు పచ్చేటట్లు పనిచేస్తూ వుండేవాడు. నేను తినే తిండి, ఉండే కొంపను గురించి చెప్పటానికే భయంవేస్తుంది. పొలాల్లో పని చేసే గుర్రంలాగే నేను జీవితాన్ని గడిపాను" అని కీపెన్ చెప్పాడు. పశ్చిమజర్మనీలో దోపిడీ మరింత నిరాహాటంగా సాగేందుకై జరుగుతున్న బోటీ, గ్రామాలకుకూడా ప్రాకి చిన్నరకం రైతులపిలువునా దోపిడీచేస్తూంది" అని కూడ అతను చెప్పాడు.

పాన్ ప్రభుత్వం అవలంబించే వినాశకర విధానంవల్ల అనేకమంది మధ్యతరగతి వ్యాపారస్థులుకూడ అక్కడ జీవించలేక డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో ఆశ్రయం పొందటానికి వస్తున్నారు. వీరిలో ఒకని పేరు వెర్నర్ వెడ్లింగ్ గుత్తాధిపతుల పోటీకి మిగిలినవారి వలె అతను కూడ తట్టుకోలేకపోయాడు. "మూడు నెలలో కనీసం అరడజను మంది చిల్లర వర్తకులు దివాలా తీశారు" అని 52 సంవత్సరాల వృద్ధుడు హెసాల్ పశ్చిమ జర్మనీ నుండి ఐదువదేల తరువాత చెప్పాడు "పెద్ద పెద్ద వరిశ్రమలకు విధించిన పన్నులతో కొంత రెమిషన్ ఇచ్చారు. చిన్న చిన్న పరిశ్రమలు, చిల్లరవర్తకం పూర్తిగా దెబ్బతిన్నాయి" అని 28 సంవత్సరాల యువకుడి వోల్ఫ్ అన్నాడు. వీరంతా ఇప్పుడు డ్రెస్డన్ జిల్లాలో స్థిరపడ్డారు. తమ భవిష్యత్‌కు భద్రత ఏర్పడిందనే సంతృప్తితో సంతోషంగా జీవిస్తున్నారు.

డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో కొత్త జీవితాన్ని అరంభించిన కొద్ది యువకుల జీవిత విధానాన్ని పూర్తి జాతీయదృక్పథంతో అభివృద్ధిచెందాలో స్పష్టం కాగలదు. హైదిస్కో అనే 20 సంవత్సరాల యువతి. బెర్లిన్ నగరంలోని ఒకపెద్ద ప్యాన్సీ షాపులో పని చేస్తుంది. 1964 సెప్టెంబరు 1వ తేదీ నుండి ఆమె సెకిండర్ టెక్నికల్ కాలేజీ శిక్షణ పొందేందుకై క్లాసులకు హాజరవుతుంది.

పీటర్ జోర్నర్ 1961 నుండి డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో ఉంటున్నాడు. ఒక రసాయనిక పరిశ్రమలో నైపుణ్యంగల కార్మికుడుగా శిక్షణ పొందాడు. 1963 సెప్టెంబరు 1 వ తేదీనాటికి అతను తనవృత్తిలో శిక్షణను పొంది మంచి పరిజ్ఞానంతో పుట్టిన దయ్యాడు.

అదే విధంగా మోన్‌ప్రడ్ పీటర్ పరిస్థితి కూడా. గాట్టింగన్‌లోని ప్రభుత్వ పరిశ్రమలో కార్మికుడుగా అతను చేరాడు. పనిచేస్తూనే శిక్షణపొంది ఇప్పుడు షిఫ్టు ఫోర్‌మన్‌గా ప్రమోట్ అయ్యాడు.

పాత జీవితాన్ని వీడి కొత్త జీవితానికై సాగే మారంగా ఏవో కొన్ని సంఘర్షణలు తప్పవు. కార్ల్ షుట్జ్ అనే ఎలక్ట్రిషియన్ విషయంలో ఇది స్పష్టంగా కనపడుతోంది.

ఇప్పుడు అతను ప్లెస్సాలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. అతను ఇలా చెప్పుతున్నాడు. "పశ్చిమ జర్మనీలోని పరిస్థితులకు ఇప్పుడు నేను ఇక్కడ జీవిస్తున్న పరిస్థితులకు పొంతన లేదు యువకులలో విద్యా విజ్ఞానంను వెదజల్లాలనేది నా ఆకాంక్ష. యువకుల ఎడ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ అనన్యసరంగా నా వాంఛ నెరవేరింది"అని ఆయన అన్నాడు.

1954 డిసెంబరు 18వ తేదీనుండి మార్చి 18వ తేదీవరకు పశ్చిమ జర్మనీ నాటోపై సైన్యంనుండి 14మంది సైనికులు, జూనియర్ అధికారులుసైతం డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో ప్రవేశించారు ఈ విధంగా వీరు ఎందుకుచేయవలసి వచ్చిందో కారణాలను వివరిస్తూ పశ్చిమ జర్మనీ సైన్యమాని కాధికారి మిర్‌బాస్ ఒక ప్రకటన చేశారు అధికారులలో, కమ్యూనిస్టు వ్యతిరేకతతో పాటు, అహంభావం, పాశకవిత్వం మూర్తీభవించి ఉన్నాయని ఆ ప్రకటనలో అతను తెలిపారు.

పశ్చిమ జర్మనీ నుండి పారిపోయి వచ్చి డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో ఆశ్రయం పొందిన పీటర్ గ్రెహా ఇలా అన్నాడు: "పాన్ ప్రభుత్వ అభిప్రాయాలతో నేను ఏకీభవించలేను. పైనికాధికారుల ఆజమాయిషీలో ఉన్న పాన్ ప్రభుత్వం పైకిని నేను ఏమాత్రం అంగీకరించలేను."

వరదబాధితులకు ఆక్స్‌ఫర్డ్ కమిటీ సహాయం

లండన్, అక్టోబర్ 5

ఆంధ్రప్రదేశ్‌లో వరదలకు గురైనవారి సహాయార్థం ఆక్స్‌ఫర్డు ఫామిన్ రిలీఫ్‌కమిటీ అయిదువేల స్టర్లింగులను విరాళంగా ప్రకటించింది. మద్రాసులోగల సాల్వేషన్ ఆర్మీ హెడ్ క్వార్టర్సు ద్వారా ఈ సొమ్మును వరదబాధితులకు అందిస్తారు.

గింజల ధరలు పెరిగి ప్రజల అవస్థ

విజయవాడ, అక్టోబరు 5

గతంవారంలో కురిసిన వర్షాల వల్ల అనేక ప్రాంతాలలో పంటలకూ, ఇండ్లకూ బాగా నష్టంకలిగింది కొన్నిచోట్ల పశువులు మరణించాయి అనగే అధికధరలతో భారంగా కూలి నాలి చేసుకొనే జనం బ్రతుకు మరింత బాధావహమయింది. వాలచోట్ల గింజల ధరలు పెరిగాయి బుడమేటి వరదమూలంగా లక్షఎకరాలూ, కొల్లేటి సొంగు భలన 30000 ఎకరాలూ, అప్పాపురం ప్రాజెక్టు భూములు 25,000 ఎకరాలూ మునిగిపోయినవి

గుంటూరుజిల్లా బాపట్లతాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బొద్దు కృపానందం గారిలా వ్రాస్తున్నారు:

బాపట్ల తాలూకా అప్పాపురం ప్రాజెక్టు భూములు యీ మధ్య కురిసిన భారీవర్షాలకు కొట్టిపర్ల కొండబాలవారిపాలెం, చినలింగాయపాలెం, ఒల్లూరు, లింగంగుంట, పునలూరు, తట్లూపాడుపాలెం, గరికిపాడు కొండపాటూరు, కాకుమాను, పాండ్రపాడు, అప్పాపురం మొదలుగల గ్రామాలలో సుమారు 25 వేల యకరాల వరిపైరు భూములు నీటిలో మునిగి యున్నవి. చినలింగాయపాలెం, కొండపాలవారి పాలెం గ్రామాలకు వరదలమీద కృష్ణకాలువకు వస్తూయున్నారు. రవాణాలు బందుఅయినాయి పై నుండి వచ్చిన వరదనీరు దిగువకు పోవుటకు సరిపోని వరదలేక కొట్లిపర్ల దిగువ ముదుగు కాలువ కట్టలకు, గండ్లు పడినవి. దిగువ జాపూడి, మన్నవ రైతులు నిద్రలేక రేయి పగలు జాగ్రత్తగావుండి కట్టకాపాడుకొంటూయున్నారు. దొప్పలపూడి మన్నవదగ్గర ఒకగండిపడి 5 వేల ఎకరాలు ముంపుకు గురియైనది. రైతులు ఆ దోళన చెందుతున్నారు.

ఈ ప్రాంతాల రైతులు యీ వరద చూచి హడలిపోతున్నారు. ఈపరిస్థితులలో ప్రభుత్వం యేలా అని చింతిస్తున్నారు.

వరద ప్రాంతం రైతుల, రాజకీయ పార్టీల నాయకులు, సమాహేరాలు జరిపి దారి వలపాలు తీసుకొని, వచ్చే సంవత్సరం యీ ముదుగు యిబ్బందులు లేకుండా చేస్తారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూయున్నాను.

కొల్లేటి గ్రామాలలో పంటల ముంపు

పెదకాపవరం, అక్టోబరు 4

కృష్ణా గోదావరి జిల్లా పెద కాపవరం గ్రామకమ్యూనిస్టుశాఖకార్యదర్శి శ్రీకుచ్చర్లపాటి పేర్రాజాగారు ఇలా వ్రాస్తున్నారు.

"భీమవరం తాలూకా కొల్లేటి గ్రామములలో వరిపస్యం వరదవల్ల మునిగింది.

మునకకు గురికాబడిన గ్రామములు పెద కాపవరం, ఆకివీడు, పిప్పరపురం, దిగమిల్లి పాడు, తుంపగడవ, కోళ్ళపర్రు అప్పారావు పేట, తరటూవ, గుమ్మలూరు, చినకాపవరం, కొప్పిడి, బావాయిపాలెం, చానమిల్లి, అడవి కొలను తగ్గిరా తదితర గ్రామములలో సుమారు ఒక లక్షయకరములలోని వరి పస్యం కొల్లేటి మునకవల్ల పూర్తిగా మునిగిపోయినది. భీమవరం తాలూకా కొల్లేటి గ్రామమునకు సరిబాదించిన పై గ్రామములలోనే సుమారు మున్నది వేల యకరములలోని వరి పస్యం పూర్తిగా నష్టమైనది.

ఈ గ్రామాలకు ప్రతి సంవత్సరం ఇదేవిధంగా కొల్లేటి మునకవల్ల పంటలు పూర్తిగా మునిగిపోవటం కాంగ్రెసు నాయకులు, మంత్రులు పర్యటనచేసి అల్పటిక్షపు ఏవేవో వాగ్దానములు చేయటం, అతరువాతసంవత్సరం మునక వచ్చేవరకు యీ విషయము వారి దృష్టిలో లేకపోవటం మామూలైంది.

పైగ్రామాలలో ఇళ్ళచుట్టు వరదనీరు ప్రవహించి పశువులు నిలబడుటకూడ వీలు లేక గడ్డి వగైరాలుకూడ దొరకక ప్రజలు చాల బాధలపడుచున్నారు. వీధ్రవజలు ఏవిధమైన ఆధారములులేక వున్న వరపనటలుకూడ పోయి యేపూటకు ఆపూట జరుగుటయే చాల దుర్లభముగా వుంది.

కాన వెంటనే ప్రభుత్వం వారు పై గ్రామాలలోని రైతులందరకు తూమిలిస్తు రిమిషను యిస్తూ, దీర్ఘకాల వాయిదాల మీద అప్పులు యిస్తూ, వీధ్రవజలకు తుచిత ఆర్థిక సహాయం చేయాలి.

గుడివాడ తాలూకాలో నష్టాలు

గుడివాడ, అక్టోబరు 5

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలో తూర్పుగ్రామాలను శ్రీ వై. వెంకట్రావు (బుడమేరు రైతు సంఘ కార్యదర్శి). శ్రీ గంజి రామారావు ఎం. ఎల్. ఏ. గారలు పర్యటించిన అనంతరం ఇలా ప్రకటిస్తున్నారు.

"జనార్దనపురం, మోవర్రు, చిలుకలపాడు, చేమర్తిపాడు, పుట్టగుంట, వద్దులమెరక, అడివిరాల, రామాపురం, కడకళ్లు, నందివాడ వెనపూడి, పెదవిరివాడ, తమిడేళ, గుండేపూడి, పోలుకొండ, పునికిని, దుద్రవాళ, పెద లింగాల, చిన లింగాల యింకా అనేక గ్రామములు. బుడమేటి వీటి ముంపుకు గురి అయినవి. మొత్తం అయకట్టు అంతా వీట మునిగి వున్నది.

తరద హఠాత్తుగా రావటం, ప్రజలు యేమీ కూడ సర్దుకోలేకపోవడము మూలంగా సర్వస్వం పోగొట్టుకున్నారు.

దాలగ్రామాల్లో, గ్రామానికి 10 ఇండ్ల కన్న యెక్కువ నిలబడుటకు లేదు. మోవర్రు గ్రామములో 1600 జనాభాకుగాను 10 ఇండ్లు మాత్రం మునగకుండా తలదాచుకోవటానికి వీలుగా వున్నవి. వరిపైక పగటున 5 అడుగులనీరు ప్రవహించినది. పై గ్రామాలలో అయకట్టు లక్ష యకరములవరకు నాశనమైపోయినవి. పైదులు ఏ మాత్రం పనికిరావు. బుడమేటి వస్నేటి కట్టలు సుమారు 2 లక్షల రూపాయలు నష్టం వాటినట్లు తెలుస్తున్నది. గ్రామాల్లోని రోడ్లు, చెరువుకట్టలు సర్వనాశనమైపోయినవి.

వెంటనే దిగువ తాత్కాలిక సహాయాలు చేయించాలి.

1 గండ్లను వెంటనే పూడ్చివేయవలెను దెబ్బతిన్న గ్రామాలకు రోడ్లు, చెరువులు వీటి వదకాలకు ప్రదమ అవకాశం జిల్లాపరిషత్తువారు కలిగించాలి.

2. గ్రామాలలో పడిపోయిన పేదలయిండ్లకు వెంటనే ఆర్థిక సహాయం. కుటుంబానికి రు 100/- లకు తక్కువ గాకుండా మంజూరు చేయవలెను, ప్రతిగ్రామానికి బియ్యం పశువులకు గడ్డి సప్లయి చేయాలి.

3. రైతులకు తక్కావీ అప్పులు యివ్వాలి.

4. ఈ ప్రదేశము లన్నిటికి శిస్తు రిమిషను ప్రకటించాలి

5. వరద పతి సంహాలకు ఋణమిచ్చే శక్తిని పెంచి వెంటనే అప్పులు యిస్తుండాలి

6. అంటువ్యాధులు రాకుండా చూడాలి.

నందిగామ తాలూకాలో నష్టాలు

నందిగామ, అక్టోబరు 4

కృష్ణాజిల్లా నందిగామతాలూకా కమ్యూనిస్టుపార్టీ అర్గనైజర్ శ్రీ వి. వీరభద్రరావు గారిలా వ్రాస్తున్నారు.

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా తూర్పు ప్రాంతములోని కమ్మవారిపాలెం, గోళ్ళమూడి, కొణతమాతుకూడు, వెల్లంకి, దామూలూడు, తాటిగుమ్మి, నందబూడు, రామవాపురం, గుండెపల్లి కీసర మొదలగు గ్రామాలు జలమయం అయ్యాయి అమ్మవారిపాలెంలో ఇళ్లలోపల 5 అడుగుల ఎత్తున వీరు నోపవారం, మంగళవారం దాక ప్రవహించింది. బుధవారం, గురువారం పూర్తిగా తీసినది. మూలపల్లి, మాదిగపల్లిలో చాలా ఇండ్లుపడి పోయాయి గ్రామము మొత్తముపైనా 800 ఎకరాలు అవుతాయనుకొన్న నష్టపంట పూర్తిగాకొట్టుకొని పోయినది. కనగపంట నష్టంఅయినది.

సింహళీయులకు విదేశ ఆహ్వానాలు గురించిన నిబంధనలను సింహళ ప్రభుత్వం సడలించింది.

ఎస్. డబ్ల్యు. ఎస్. ఛారిటీఫండ్ (లాటరీ)

(పశ్చిమ బెంగాల్ ప్రభుత్వమువారిచే అనుమతింపబడినది)

మొదటి బహుమతి రు 1,30,000/-

మరియు 1225 యితర నగదు బహుమతులు

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే

18 టిక్కెట్లు రు. 10/— 54 టిక్కెట్లు రు. 24/—లు మాత్రమే

క్లోజింగ్ తేదీ 25-11-64 * డ్రా తేదీ 6-12-64

కోరిన వారికి టిక్కెట్ల ఫారములు ఉచితముగా పంపబడును.

విడి టిక్కెట్లకు అదనంగా 15 పై పంపవలెను. 25 పుస్తకములు కొన్నవారు ఆకర్షణీయమైన షరతులమీద డిస్ట్రిబ్యూటరుగా నియమింపబడుదురు. వ్రాయండి:

యస్ పాల్, ఛీఫ్ డిస్ట్రిబ్యూటర్,
15, మహాత్మాగాంధీరోడ్, కలకత్తా-9.

వర్తమాన పరిణామాలను మార్గదర్శిని

'అతివాద' కమ్యూనిజం ఒక బాలారిష్టం — లెనిన్	రు. 0-60
సామ్రాజ్యవాదం: పెట్టుబడిదారీవిధానపు అత్యున్నతదశ-వి. ఐ. లెనిన్	1-00
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం	0-20
అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంపై సోవియట్ ప్రభుత్వప్రకటన (1963 ఆగస్టు 3)	0-05
అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టడమే సోవియట్ శాంతి విధానపు మూలసూత్రం (1963 ఆగస్టు 21)	0-20
నేటిదశలో జాతీయవిముక్తి ఉద్యమం—ఎస్. ఎస్. కృష్ణన్	0-25
ప్రచండ కమ్యూనిస్టు ఉద్యమ సంప్రదాయంకొరకు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ పోరాటం—ఎం. ఎ. సుస్లోవ్	0-25
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ బహిరంగలేఖ	0-20
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర	2-00
మార్క్సిస్టు - లెనినిస్టు మూలసూత్రాలు:	
గతితార్కిక భౌతికవాదం	2-80
చారిత్రక భౌతికవాదం	2-40
పెట్టుబడిదారీ విధానపు అర్థశాస్త్రము	2-40
సిద్ధాంతం - ఎత్తుగడలు	2-25
20 వ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం—ఇ. వార్గా	1-00
సైనిక కమ్యూనిస్టుపార్టీలోని, పార్టీజీవితంలోని కొన్నిహంగులు	0-15
మార్క్సిజం - లెనినిజం: సకలదేశాల కమ్యూనిస్టులకు అంతర్జాతీయోపదేశం	0-15
సోవరిజం: వర్తమానం, భవిష్యత్తు—నెహ్రూజాన్	0-13

పోస్టేజి అదనం ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైద్రాబాద్.

ADMARK-64

కలసి ముందుకు నడవండి
కలసి పని చేయండి

"[illegible]

[illegible]

[illegible]

[illegible]

జై హింద్

[illegible]

సంపాదకవర్గం: కాళ్లగడ్డ కాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విశాసనమండలి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాళ్లగడ్డ కాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4.